

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యం : మంత్రి

మహబూబ్ నగర్ : బడుగు, బలహీన వర్గాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో వాల్మీకి బోయ నాయకులతో కలిసి మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్... సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తరవాత రాష్ట్రంలోని బలహీన వర్గాల అభివృద్ధిని చేయడానికి అన్ని రకాల చర్యలు కేసీఆర్ ప్రభుత్వం తీసుకుంటుందని వారు తెలిపారు. అందులో భాగంగా అసెంబ్లీలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపించారని తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా డైరెక్టర్ సాయిలు, వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
శనివారం 11 ఫిబ్రవరి 2023

అత్యాచారం కేసులో బాలుడికి మూడేండ్ల శిక్ష

మిడ్జిల్ : మైనర్ బాలికను అత్యాచారం చేసి ఆత్మహత్య కారణమైన మైనర్ బాలుడికి మూడేళ్ల జైలు శిక్ష విధించిన న్యాయస్థానం... ఎస్ఐ రాంలాల్ నాయక్ కథనంమేరకు వివరాలు ఇలా ఉన్నాయి...మండల పరిధిలోని మారుమూల తండాకు చెందిన ఓ మైనర్ బాలిక గత మూడేళ్ల క్రితం అదే గ్రామానికి చెందిన మరో బాలుడు పలుమార్లు అత్యాచారానికి పాల్పడడంతో పాటు ఆత్మహత్య చేసుకోవడానికి కారణమయ్యాడని అభియోగంపై 2019లో మిడ్జిల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు నమోదైనట్లు పేర్కొన్నారు. ఆత్మహత్య చేసుకున్న బాలిక విద్యార్థిని కావడంతోపాటు నిందితుడు కూడా విద్యార్థి కావడంతో విచారణ అనంతరం మహబూబ్‌నగర్ జిల్లా కోర్టులో శుక్రవారం మూడెండ్ల పాటు శిక్ష విధిస్తూ జిల్లా జడ్జి తీర్పు చేప్పారని పేర్కొన్నారు.

జోరుగా ఇసుక దందా ?

- దుందుభి లూటీ
- దర్జాగా రాత్రి వేళల్లో ఇసుక రవాణా ?
- ప్రేక్షక పాత్ర పోషిస్తున్న రెవెన్యూ పోలీస్ మైనింగ్ అధికారులు
- ఇసుక రవాణాను నిలిపితే దాడులకు పాల్పడుతున్న వైనం





దుందుభి నది నుంచి ఇసుక తరలించడం బహిరంగ రహస్యంగా మారింది. రాత్రిపూట తొమ్మిది దాటిందంటే చాలు పదుల సంఖ్యలో ట్రాక్టర్లు వచ్చి దుందిబి నదిలో దేగళ్ళ వాలుతాయి.దుందుభి నది నుండి ఇసుక తరలిపోతుందన్న సమాచారం పోలీసులకు చేరవేస్తే పట్టనట్టుగా ఉంటున్నారు. సమాచారం ఇచ్చిన రెండు మూడు గంటలకు పాత జీపును తీసుకొని సంఘటనా స్థలానికి చేరుకుంటారు.పోలీసుల కండ్ల ముందే ట్రాక్టర్లలో ఇసుక తరలిపోతుంటే చోద్యం చూస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్ జిల్లాలో కృష్ణా నదికి ఉపనది అయిన దుందుభి విస్తారంగా ప్రవహిస్తోంది.ఈ వాగులో ఇసుక నిల్వలు పుష్కలంగా ఉన్నాయి.ఉప్పునుంతల మండలం కంసాన్పల్లి దిండి చింతపల్లి వంగూరు మండలం పోతారెడ్డిపల్లి ఉల్పర తెలకపల్లి మండలం నడిగడ్డ తాడూరు మండలం మేడిపూరు నెల్లికుదురు పోతారెడ్డిపల్లి తిమ్మాజీపేట మండలం ఆవంచ శిరసావాడ పరిధిలో 90 కిలోమీటర్లు దుందుభి నది ప్రవహిస్తోంది.ఇసుక విధానాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చి మేడ్ పూర్ లో రెండు నెలల పాటు నిర్వహించింది. ముఖ్యంగా ఈ ఇసుక విధానంలో జోక్యం చేసుకొని మాఫియా టెండర్ పాడిన వారిని భయభ్రాంతులకు గురి చేశారని గ్రామస్తులు తెలిపారు.టెండర్ వేసిన వ్యక్తులను బెదిరించి ఇసుక కొనుగోలు చేయకుండా డంపులను ధ్వంసం చేశారు. దీంతో టెండర్ దారులు తమ ఇసుక డంపులను వదిలేసి హైదరాబాద్ వెళ్ళిపోయారు. ఇక ఇసుక మాఫియాకు తిరుగులేకుండా పోయింది. తెలకపల్లి మండలం కల్వకుర్తి మండల సరిహద్దుల్లో రామగిరి దగ్గర ప్రతిరోజు వందల ట్రాక్టర్ల ఇసుక కల్వకుర్తి,నాగర్‌కర్నూల్ ,అచ్చంపేట, కొల్లాపూర్,వనపర్తి పట్టణాలకు తరలిపోతుంది. సమీపంలో ఉండే గ్రామాల వ్యక్తులు కొంతమంది కలిసి ఇసుకను తరలించేందుకు సహకరి స్తున్నారు. ట్రాక్టర్లు అయితే పోలీసుల కంటబడుతుందని కొంతమంది ఎడ్లబండ్ల ద్వారా పంట పొలాల్లో డంపు చేసి రాత్రి వేళల్లో డాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. గురువారం రాత్రి రామగిరి దగ్గర కొంత మంది రైతులు మాటుగాసి 20 ట్రాక్టర్లను పట్టుకున్నారు. పోలీసులకు సమాచారం ఇస్తే రెండు గంటల తర్వాత ఘటన స్థలానికి చేరుకున్నారు. వచ్చిన పోలీసులు ఇసుక తరలిపోతుంటే ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. ఎవరైనా ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలిపోతుందని పోలీసులకు సమాచారం ఇస్తే అప్పుడు జీపు స్టార్ట్ చేస్తారు. 1947 కంటే ముందు తయారు చేసినవి కావడం చేత పది మంది దొబ్బితే తప్ప అవి స్టార్ట్ కావు. జీపులు ఎవరు తోయకపోవడం వల్ల సునాయాసంగా ఇసుక మాఫియా తప్పించుకునే అవకాశాలు. మరీ ముఖ్యంగా పోలీసులు వచ్చే ముందు మాఫియాకు సమాచారం ఇచ్చి రావడం వల్ల మాఫియా సునాయాసంగా తప్పించుకుంటున్నారు .ఎవరైనా ఇసుక నియంత్రణను చేయాలని చూస్తే వాయువేగంలో ట్రాక్టర్లను నడిపిస్తున్నారు. గతంలో ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఇసుక డంపులు పుష్కలంగా ఉన్నాయి. ముఖ్యంగా దుందుభి వాగుతోపాటు కోయిల్ సాగర్‌లో అధికంగాఉన్నాయి. అడ్డాకుల హన్వాడ, జడ్చర్ల మిడ్జిల్ ,ఆవంచ పరిధిలో ఈ డబ్బులు ఎక్కువగా ఉన్నాయి. కృష్ణానదితో పాటు అలంపూర్ తుంగభద్ర నదీ సమీప ప్రాంతాల్లోనూ మనకు ఎక్కువగా ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మన రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్ సైతం ఇసుక అక్రమంగా తరలిపోతుందన్న విమర్శలు వస్తున్నాయి.

సంబంధిత అధికారుల ప్రేక్షక పాత్ర

పోలీసులు రెవెన్యూ అధికారులు మైనింగ్ శాఖకు సంబంధించిన వారు సమన్వయంతో ఇసుకను నియంత్రణ చేయాల్సి ఉంది.పోలీసులైతే నెల నెల మామూలు తీసుకొని ఇసుక మాఫియాను పెంచి పోషిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఇక మైనింగ్ అధికారులు అయితే మా దగ్గర పోలీసు బలగాలు లేవు. మేము రాత్రిపూట వస్తున్న ట్రాక్టర్లను ఎలా నియంత్రించగలమంటూ చెబుతున్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఈ విధానాన్ని తీసుకొచ్చి అక్రమాలు అరికట్టాలని కోరారు.

పోలీసుల వైఖరి వల్లే ఇసుక తరలిపోతుంది

పోలీసుల ఉదాసీన వైఖరి వల్లే దుందుభి నది నుండి ఇసుక తరలిపోతుంది. ముఖ్యంగా దుందుభి నది నుండి ఇసుక తరలిపోకుండా ఇసుక విధానాన్ని తీసుకువచ్చి అక్రమాలను కట్టడి చేయాలి. ఇసుక అక్రమాలు ఆపకపోతే నీటి నిల్వలు పడిపోయి ఈ ప్రాంత రైతుల సాగునీరు లేక తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది
వి ప్రభాకర్ రెడ్డి,
రైతు నడిగడ్డ తెలకపల్లి మండలం

కస్టర్డ్ యాపిల్ యూనిట్ నిర్వహణ భేష్ : కలెక్టర్



మహబూబ్ నగర్ : నవాబ్ పేట మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనంలో నిర్వహిస్తున్న సీతాఫలాల ప్రాసెసింగ్ యూనిట్ నిర్వహణ బాగుందని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. శుక్రవారం అయన నవాబ్ పేట తహసిల్దార్ కార్యాలయాన్ని, ఎంపీడీవో కార్యాలయాన్ని, మండల మహిళా సమాఖ్యలో నిర్వహిస్తున్న కస్టర్డ్ యాపిల్ యూనిట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసిల్దార్ కార్యాలయంలో ధరణి సెక్షన్ ను సందర్శించి ఇప్పటివరకు ధరణి కింద మండలంలో బుకైనా స్లాట్స్, ప్రత్యేకించి శుక్రవారం బుక్ అయిన స్లాట్స్ వివరాలను అడిగి తెలుసు కున్నారు .ఈ సందర్భంగా మండలంలోని తీగలపల్లి గ్రామానికి చెందిన ఎండి. జహంగీర్ అనే భూ విక్రయిదారంతో జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా మాట్లాడుతూ ధరణి కింద స్లాట్ ఎప్పుడు బుక్ చేసుకున్నారని? ఏ టైం ఇచ్చారని? అడిగారు.అనంతరం ఎంపీడీవో కార్యాలయం తనిఖీ చేసి ఎంపీడీవో శ్రీలత, ఎంపిఓ,సీసీ లతో మాట్లాడారు. ఉపాధి హామీ పథకం కింద కూలీల సంఖ్య, చేస్తున్న పనుల వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్న అనంతరం మాట్లాడుతూ ఉపాధి హామీ కింద కూలీల సంఖ్యను పెంచాలని, ఇప్పుడు ఎలాంటి పంట కోతలు వంటివి లేనందున ప్రతి గ్రామంలో కనీసం 35 మంది కూలీలైన పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను ఎంపీడీవో ,ఏపీవో, సీసీలు క్షేత్రస్థాయిలో అన్ని గ్రామాలలో తిరిగి కూలీల సంఖ్య పెంచే విధంగా చూడాలన్నారు. ఎంఎంఎస్ లో కస్టర్డ్ యాపిల్ యూనిట్ తో పాటు, చింతపండు యూనిట్ కూడా నిర్వహిస్తున్నారని తెలిపారు.ఆగస్టు,సెప్టెంబర్ నెలలో కస్టర్డ్ యాపిల్ సేకరించి దాని ద్వారా గుజ్జుని తీసి స్కూప్ కంపెనీకి పంపిస్తామని ,దీని ద్వారా వచ్చిన లాభాన్ని మండలంలోని మండల మహిళా సభ్యుల సభ్యులకు పంపిణీ చేస్తామన్నారు.అలాగే దీంతో పాటు, చింతపండు తయారు ని కూడా రైతుల నుంచి సేకరించి చేస్తామని, గడచిన రెండేళ్ల నుంచి ఈ యూనిట్ ను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీలత ,నిర్వాహకులు కలెక్టర్ వివరించారు. కస్టర్డ్ యాపిల్ ,చింతపండు యూనిట్ పనులకు హాజరైన అనంతరం తిరిగి వారి సొంత పనులు చూసుకుంటారని తెలిపారు. ఎన్మనగండ్ల గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట స్థానిక సంస్థలు ,రెవెన్యూ అదనపు కలెక్టర్ కె .సీతారామారావు, నవాబుపేట ఎంపీడీవో శ్రీలత ,డిప్యూటీ తహసీల్దార్ లిఖితారెడ్డి ఉన్నారు .

యువత దేశానికి వెన్నుముక : ఎస్పీ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



యువత దేశానికి వెన్నెముక లాంటి వారిని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. శుక్రవారం స్వామి వివేకానంద డిగ్రీ కళాశాలలో సైబర్ క్రైమ్ మరియు షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు అంటే యువతే అని, ప్రస్తుత యువత చెడుపోకడ పోవడంపై టెక్నాలజీ ప్రభావం చాలా ఉందన్నారు. అయితే 100 , సిటీంకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, ప్రేమ పేరుతో యువత మోస పోవద్దని వారు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హనుమప్ప , ఎస్‌విడిసి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్, షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.

' పబ్లిక్ పరీక్షలకు సిద్ధం కావాలి '



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

విద్యార్థులు బాగా చదివి పరి పబ్లిక్ పరీక్షలకు సిద్ధం కావాలని తెలంగాణ ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు అన్నారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు భయానికి గురి కావద్దని వారు అన్నారు. త్వరలో జరగనున్న పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు సంసిద్ధం కావాలని తెలిపారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని వారు తెలిపారు. ప్రైవేటు కళాశాల కన్నా ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్, నాయకులు నందు, మాణిక్యం, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాదబీమా కార్డుల పంపిణీ

నవతెలంగాణ -మహమ్మదాబాద్

మండల పరిధిలోని గాధీర్యాల్ గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలకు సభ్యత్వ నమోదు, ఇన్సూరెన్స్ కార్డులను కార్యక్రమాన్ని మండల సంయుక్త కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకున్నఅభ్యర్థులకు అనుకోని ప్రమాదం వలన మరణించిన, అంగవైకల్యం ఏర్పడిన వారికి ప్రమాద బీమా రెండు లక్షలు వర్తిస్తాయని, ప్రతి ఒక్కరు కాంగ్రెస్ సభ్యత్వం తీసుకొని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, ధ్యానముని రాములు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెండ్లికి అభిమన్యు రెడ్డి ఆర్థిక సాయం

నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని బీబీనగర్ గ్రామపంచాయతీకి చెందిన పాల్లవత్ నాను నాయక్ కుమార్తె సరిత వివాహానికి 10,000/- రూపాయలు యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని అందించిన బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందించారు. .ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ యువత విభాగం ప్రధాన కార్యదర్శి విజయ్ రాథోడ్, వార్డు మెంబర్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు భాస్కర్ నాయక్, వినోద్ నాయక్, రాజు నాయక్, గణేష్ నాయక్, శ్రీను నాయక్, గోపిచంద్ నాయక్, నరేష్ నాయక్, శివ నాయక్ నాయకులు, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

' కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి '

నవతెలంగాణ మిడ్జిల్



కంటి వెలుగును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచులు నారాయణరెడ్డి జంగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని బోయినపల్లి మున్నూరు గ్రామాలలో కంటి వెలుగును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంధత్య నివారణకు కోసం ప్రభుత్వము గ్రామీణ ప్రాంతాలలో కంటి వెలుగు పథకాన్ని తీసుకురావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పేద ప్రజల కోసం ఇలాంటి పథకాలు ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీపీ తిరుపతమ్మ ,ఎంపీటీసీ సుదర్శన్, డాక్టర్లు మనిప్రియ, కృష్ణ కుమార్, వైద్య సిబ్బంది దేవయ్య ,జంగయ్య, గీత, పారిజాత, తిరుపతమ్మ, పాల్గొన్నారు.

టీఎస్- ఐపాస్ దరఖాస్తులను ఆమోదించాలి : కలెక్టర్

నవ తెలంగాణ మహబూబ్ నగర్



జిల్లాలో టీఎస్ బైపాస్ కింద పరిశ్రమల స్థాపనకై వచ్చిన దరఖాస్తులు అన్ని అర్హతలతో ఉన్నట్లయితే ఏలాంటి ఆటంకాలు లేకుండా సాధ్యమైనంత త్వరగా ఆమోదించాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ, టీఎస్ ఐపాస్ కమిటీ సమావేశంలో ఆయన టీఎస్-ఐపాస్ కింద పరిశ్రమల స్థాపన అనుమతి కై వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ టీఎస్- ఐపాస్ కింద పరిశ్రమల స్థాపనకు సుమారు 20 శాఖలు అనుమతులు ఇవ్వవలసి ఉంటుందని, సింగిల్ విండో పద్ధతిన వీటన్నిటికీ అనుమతులు ఇస్తున్నందున అన్ని దరఖాస్తులు సక్రమంగా ఉన్నట్లయితే అలాంటి వాటికి ఎలాంటి ఆటంకాలు లేకుండా సాధ్యమైనంత త్వరగా అనుమతించాలని చెప్పారు. ఆయా శాఖల లాగిన్లలో దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా చూసుకోవాలని తెలిపారు. కాగా టి ఎస్- ఐ పాస్ కింద 482 దరఖాస్తులు రాగా కమిటీ 417 దరఖాస్తులకు ఆమోదం తెలిపింది.తక్కినవి పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. జిల్లా పరిశ్రమల మేనేజర్ బాబురావు, ఆర్డీవో నరేష్ ,డిటిఓ కోమలి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సుధాకర్, గిరిజన సంక్షేమ అధికారి చటరు నాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ యాదయ్య గౌడ్ ,గ్రౌండ్ వాటర్ డిడి రాజేంద్రకుమార్ ,మైన్స్ శాఖ ఏడి డాక్టర్ విజయకుమార్, డ్రగ్ ఇన్ స్పెక్టర్లు రఫీ,రబియా, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్ స్పెక్టర్ మోహన్ రెడ్డి, కార్మిక శాఖ డిసి చంద్ర శేఖర్ గౌడ్ హాజరయ్యారు.

జీపీ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించకపోతే సమ్మె చేస్తాం : సీఐటీయూ

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్



జిల్లాలో గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించకపోతే సమ్మె చేస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ రూరల్ మండలంలోని పలు గ్రామాలలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు గ్రామాల్లో మూడు నెలల జీతాలు బకాయి ఉన్నాయని, అందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం 8500 రూ ఇవ్వడంలేదన్నారు.డీపీఓ ఆదేశానుసారం 10 లక్షల తపాలా బీమా చేయాలన్నారు. సంవత్సరానికి రెండు జతల బట్టలు ,సబ్బులు నూనెలు బ్లౌజులు, నెలకోసారి హెల్త్ చెకప్ చేయాల్సి ఉండగా ఏ గ్రామంలోనూ నిబంధనలు పాటించడం లేదని ,సర్పంచులు ప్రజాప్రతినిధులు ఇష్టానుసారంగా కార్మికులపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ,గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ గౌడ్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. జీవో నెంబర్ 51 సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. .జిల్లా పాదయాత్ర ఈనెల 20వ తేదీ అన్నాసాగర్ దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి గ్రామం నుంచి చేపడుతున్నామని వారు తెలిపారు.బాల నాగయ్య వీరన్న హుస్సేనయ్య చిన్న వెంకటయ్య పాండు పాల్గొన్నారు

మారుతున్న రాజకీయ పరిణామాలు

- సామాన్యులు ఎన్నికలలో గెలిచే పరిస్థితులు తక్కువ
- నాగర్ కర్నూల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వంశీకృష్ణ

తెలంగాణలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ప్రధానంగా రాజకీయ సామాజిక అనుభవాలు కలిగిన మేధావులు మౌనం దేశానికే ప్రమాదకరం.కార్పొరేటీకరణ పెరిగి గెలుపే లక్ష్యంగా కొంతమంది నాయకులు కోట్లు ఖర్చుపెట్టి గెలుస్తున్నారు. కోట్లు ఖర్చుపెట్టి రెట్టింపు ఆదాయం వచ్చేలా రాజకీయాలను వ్యాపారంగా మారుస్తున్నారు. పారదర్శ రాజకీయాల కోసం కాలమే నిర్ణయిస్తుందని నాగర్‌కర్నూల్ డీసీసీ అధ్యక్షులు వంశీకృష్ణ అన్నారు.

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి





నవ : రాబోయే ఎన్నికల్లో అధికార పార్టీ టీఆర్ఎస్ ను ఎలా ఢీకుంటారు ?

వంశీ : మేము ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశాం. ప్రజల ముందుకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నాం. 2014- 18 ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నారు. నిరుద్యోగ భృతి మూడెకరాల భూమి రైతు రుణమాఫీ వంటివి అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

నవ : సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన మీకు ఇప్పటి రాజకీయాలు ఎలా అనిపిస్తున్నాయి.

వంశీ :25 సంవత్సరాలుగా నేను రాజకీయాలను పరిశీలిస్తున్నాను. కాంగ్రెస్ పార్టీలో డీసీసీ అధ్యక్షులుగా ఒకసారి ఎమ్మెల్యేగా అచ్చంపేట నుండి ప్రాతినిధ్యం ఊహించాను. ఎన్నికల లో డబ్బుకు ఇంత ప్రాధాన్యత ఉండేది కాదు. ఇప్పుడు ప్రజాప్రతినిధిగా గెలవాలంటే కోట్లు ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇది దురదృష్టకరం.2014 నుంచి రాజకీయాలు వ్యాపారంగా మారడం అధికమైంది.

నవ: ప్రభుత్వ విధానాలు ఎలా ఉన్నాయి ?

వంశీ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్షల కోట్ల అప్పు తెచ్చి సంక్షేమ పథకాల పేరుతో ఖర్చు చేస్తున్నారు. కొంతమందికి ఉచితమని పథకాలు ఇస్తూ అందరిపై అప్పులు మోపుతున్నారు.మూడు రూపాయలు ముందు నుండి ఏడు రూపాయలు వెనుక నుండి గుంజుతున్నారు. ఎకరాకు పదివేలు ఇచ్చి రైతు నుండి లక్ష రూపాయలు పరోక్షంగా తీసుకుంటున్నారు. విద్యుత్ ఛార్జీలు కిరోసిన్ బస్ చార్జీ మంచి నునె గ్యాస్ పెట్రోల్ రిజిస్ట్రేషన్ వంటి అనేక వస్తువులకు ధరలు పెంచారు. పెంచిన ధరల దగ్గర రైతులకు ఇస్తున్నది తక్కువే. ఒక సూర్య రశ్మిక తప్ప భూమి మీద అన్ని వస్తువులకు ధరలు పెంచారు.ఈనెల 28 నాడు రైతుబంధు ఇస్తూ డిసెంబర్ 31 నాడు తాగమని చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో తాగునీరు లేకపోయినా పుష్కలంగా మందు దొరుకుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ఇకనుండి మొబైల్ వైన్ షాపులు వస్తాయట. కేంద్రంలో మోడీ రాష్ట్రంలో కేడి ఇద్దరు ప్రజలను వంచన చేస్తున్నారు.శ్రీలంక వెనుజులా మాదిరిగా తెలంగాణలో త్వరలోనే అడుక్కుతినే రోజులు వస్తాయి.

నవ: నాగర్ కర్నూల్ రాజకీయాలపై మీ అభిప్రాయం ?

వంశీ: నాగర్ కర్నూల్ రాజకీయాలు భ్రష్టు పట్టిస్తున్నాయి. రెండు రోజుల క్రితం జరిగిన జెడ్పి ఎంపిక అనేక విమర్శలకు తావిస్తోంది. రాజకీయ అనుభవం పట్టుదల గలిగిన యువకుడు భరత్ ప్రసాద్‌కు కాకుండా ఉరుకొండ జడ్పీటీసీ శాంత కుమార్ కి ఇవ్వడం అన్యాయమే. అచ్చంపేట నాగర్ కర్నూల్ ఎమ్మెల్యేలు కావాలని చెప్పి ఇలా చేస్తున్నారు. ఇప్పటికిప్పుడు వందల కోట్లు సంపాదించాలనే తహతహ వీరులో ఉంది. ఇక కల్వకుర్తిలో అనేకమంది ఆశావాహులు ఉన్నారు. ప్రముఖ ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఐక్యత ఫౌండేషన్ పేరుతో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఉప్పల కృష్ణయ్య సైతం ఉప్పల ట్రస్ట్ పేరు పెట్టి తలకొండపల్లి పరిధిలో సేవా కార్యక్రమాలు చేయడం స్వాగతించే విషయం. వీరు కాంగ్రెస్ పార్టీకి నుండి సభ్యత్వం పొందలేదు.కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయన్నమాట నిజం. అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కేడి నెంబర్ 100 అనే పదానికి సరిగ్గా సరిపోతాడు.

నవ : సంక్షేమ పథకాల పట్ల మీ అభిప్రాయం ఏమిటి ?

వంశీ : తెలంగాణలో అమలవుతున్న దళిత బంధు దగాబదుగా మారింది. డబల్ బెడ్ రూములు టిఆర్ఎస్ కార్యకర్తలపై ఇస్తున్నారు. ఎమ్మెల్యే దగ్గర ఉండి బ్రోకరిదానికి పాల్పడుతున్న వారికి పథకాలు వర్తిస్తున్నాయి. ముఖ్యంగా అచ్చంపేటలో ఎవరైనా పథకాల విషయంలో ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు చిత్రహింసల పాలు చేస్తున్నారు. రెండు పక్కల గదుల కోసం మొదట ఏడు లక్షలు చెప్పారు తర్వాత ఐదు లక్షలు చేసి ఇప్పుడు మూడు లక్షలకు తగ్గించారు.ప్రతి నియోజకవర్గానికి దళిత బంధు కింద 2000 మందికి ఇస్తామన్నారు ఇప్పుడు 200 మందికి తగ్గించారు.

నవ : ప్రజలల్లో మార్పు ఎలా వస్తుంది ?

వంశీ : ప్రజలలో మార్పు రావడం పక్కా. ముఖ్యంగా అడవి ఎండినప్పుడు అగ్గి అంటుకుంటుంది. ప్రజలలో ఆకలి మంటలు ఉన్నప్పుడే విప్లవానికి దారి తీస్తాయి. మరికొద్ది రోజుల్లో పాలకుల పన్నాగాలన్నీ బట్టబయలౌతాయి. ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నారు.

నవ : పాలమూరు రంగారెడ్డి పై మీ అభిప్రాయం ఏమిటి ?

వంశీ : పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై ప్రజల ఆశలు ఆడి ఆశలుగా మారాయి. మొదట నూట 120 టీఎంసీలకు ప్రతిపాదించిన ఈ పథకం క్రమంగా తగ్గింది. 60 రోజులలో 120 టీఎంసీలు తోడాలని మొదట ప్రతిపాదించారు. రోజుకు రెండు టీఎంసీల చొప్పున లిఫ్ట్ చేయాల్సి ఉంది . ఇట్లా అయితే 12 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. దీనిని 60 రోజుల వరద జలాలకు తగ్గించారు. ఇలాగైతే 60 టీఎంసీలు మాత్రమే చేస్తారు. ముఖ్యంగా 60 టీమ్స్ ల నుండి 30 టీఎంసీలు డిండికి తరలిస్తే మిగిలేవి 30 టీఎంసీలు మాత్రమే.టీఎంసీలతో12 లక్షల ఎకరాలుఏలా సాగు చేస్తారో పాలకులు చెప్పాలి.

నవ : ప్రజలకు మీరు ఇచ్చే సూచనలు ఏమిటి ?

వంశీ : ప్రజలు పరిపాలన దక్షులను ఎన్నుకోవాలి. వ్యాపార ధృక్పథం కలిగిన వారిని ఎన్నికల్లో గెలిపిస్తే వారు వ్యాపారం చేసి కోట్లు సంపాదిస్తారు తప్ప ప్రజలకు మేలు చేయరు. మన కండ్ల ముందు ఉన్న నాయకులను ఒకసారి పరిశీలించండి. వచ్చే ఎన్నికల్లో ప్రజా సేవకులకు అవకాశం కల్పించండి.

లుంబినిలో స్వయం పాలన దినోత్సవం



మహబూబ్‌నగర్ :జిల్లా కేంద్రంలోని లుంబిని హైస్కూల్లో విద్యార్థులు స్వయంపాలన దినో త్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులే అధ్యాపకులై తరగతి గదిలో తమ బోధనా పటిమను ప్రదర్శించారు తదనంతరం విద్యార్థి - అధ్యాపకుల సమావేశంలో వారి అనుభవాల్ని వివరించారు. అధ్యాపక వృత్తి ఎంత కష్టతరమైంది. అయినప్పటికీ అత్యంత ప్రతిష్ఠాత్మకమైన వృత్తిగా భావించాలని తమ అనుభవాల్ని నెమరు వేసుకున్నారు.తమ భావి జీవితాల్లో ఇదొక చిరస్మరణీయ సంఘటన గా మధుర జ్ఞాపకంగా వుంటుందని అభిప్రా యపడ్డారు.ఈ సమావేశంలో పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్‌లు అధ్యాప కులు అధ్యాపక వృతిలోని అనిమెళకువల్ని విద్యార్థి - అధ్యాపకులకు వివరించారు.

పత్తి రైతులకు న్యాయం చేయాలి : సీపీఐ(ఎం)



కోడేరు : జిల్లాలోని పత్తి రైతులకు క్వింటాలు కు 12 వేలు ధర నిర్ణయించి పత్తి కొనుగోలు చేసి న్యాయం చేయాలని మండల కార్యదర్శి పి నరసింహ ఆధ్వర్యం లో శుక్రవారం తహసీల్దార్ మల్లికార్జున రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఆరుగాలం కష్టపడిన రైతులకు అన్యాయం జరిగేలా తక్కువ ధరలకు పత్తి కొనుగోలు చేయడం చాలా దుర్మార్గమన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి క్వింటాలుకు 12 వేల రూపాయలు ధర నిర్ణయిం చాలన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు ఎండి మాలిక్ రైతులు ఉన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

మహమ్మదాబాద్ : మండల పరిధిలోని చౌదర్పల్లి పెద్ద తండాలో శుక్రవారం జెడ్పీటీసీ సభ్యుడు మాచారం శ్రీనివాస్ రెడ్డి రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు పథకాన్ని18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీదేవి,ఎంపీటీసీ సోనీ బాయి,డీలర్ గోపాల్ నాయక్, గ్రామస్తులు దెవిజా నాయక్,వైద్య బృందం,ఆశవర్కర్లు,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

విరిగిపడ్డ కటౌట్ తప్పిన ప్రాణాపాయం

- ప్రమాద భరితంగా నాయకుల కటౌట్లు
- ఫ్లెక్సీ లే వద్దంటే కొత్త ఆచారాలు ?

నవతెలంగాణ- జడ్చర్ల



తమ నాయకుల పుట్టినరోజు వేడుకలకు ప్రత్యేకత చాటు కునేందుకు అభిమానులు చేస్తున్న చష్టాలు సామాన్యం బీద ప్రజల ప్రాణాలపై చెలగాట మాడుతుంది. శుక్రవారం రద్దీగా ఉండే కల్వకుర్తి బస్టాండ్ సమీపం లో ఇటీవల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పుట్టినరోజు కోసం ఏర్పాటుచేసిన కటౌట్ విరిగిపడడంతో పండ్ల బండి ఆటోలు ధ్వంసం అయ్యాయి. కటౌట్ పడుతున్న సమయంలో పండ్ల వ్యాపారం చేస్తున్న లక్ష్మీ అనే మహిళ అక్కడి నుంచి పరిగెత్తి తన ప్రాణాలు కాపాడుకుంది. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఐటీ మున్సిపల్ మంత్రి కేటీఆర్ పట్టణాలలో అభిమానులు విచ్చలవిడిగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదని అలా చేసిన వారికి నష్టపరిహారం విధించాలని చట్టం తెచ్చినా కూడా అధికార పార్టీ చుట్టాలుగా మారుతున్నాయి. ఈనెల మూడవ తేదీ మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పుట్టినరోజు సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయన అభిమానులు పోటాపోటీగా పట్టణంలో ఎక్కడపడితే అక్కడ ఎలాంటి అనుమతులు లేకుండా 40 ఫీట్ల కటౌట్లు ఏర్పాటు చేయడంతో కొత్త సంస్కృతికి తెరలేపారు. అభిమాన చాటుకోవడం తప్పులేదు కానీ అది ప్రజలకు ఇబ్బంది కలగకూడదని ఆలోచన వారికి లేకుండా పోయిందని సామాన్యులు విమర్శిస్తున్నారు. ఒక్కో కటౌట్ విలువ దాదాపు 50 వేల వరకు ఉంటుందని ఇంత విలువైన కటౌట్లను అధిక మొత్తంలో ఏర్పాటు చేసిన కనీస జాగ్రత్తలు పాటించకపోవడం మున్సిపాలిటీ అధికారులు సూచించకపోవడంపై పలు విమర్శలు ఇస్తున్నాయి.ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు కటౌట్ వేసిన నాయకులకు ఫైన్లు వేసి మరోసారి ఇలాంటికటౌట్లు నిర్మించకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పాణం పోతుండే : లక్ష్మీ పండ్ల వ్యాపారి



12 గంటల ప్రాంతంలో కటౌట్ విరుగుతున్నట్టు శబ్దం రావడంతో పక్కకు పరిగెత్తాను. అది పడడంతో పక్కనే ఉన్న ఆటో పండ్ల బండి కూడా పూర్తిగా ధ్వంసమై పండ్లు చితికిపోయాయి. ఏమాత్రం అప్రమత్తంగా లేకుంటే ప్రాణాలు పోయేవి.

నవతెలంగాణ వనపర్తి
2
శనివారం 11 ఫిబ్రవరి 2023



తాహసీల్దార్‌కు వినతి

వనపర్తి : గతంలో ఇచ్చిన వ్యక్తిగత దరఖాస్తులను పరిశీలించి అందరికీ ఇండ్లు , ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పుట్ట ఆంజనేయులు ఆధ్వర్యంలో వనపర్తి తాహసీల్దార్ రాజేందర్‌గౌడ్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఫిబ్రవరి మూడో తేదీన జరిగిన ధర్నాలో ప్రజలు ఇచ్చిన 150 వ్యక్తిగత దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జాబితా తయారు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్రూం, పింఛన్లు , స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల నిధులు ఇవ్వాలని కోరారు. అందజేసిన వ్యక్తిగత దరఖాస్తులను విచారించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిచో ఉద్యమాలు ఉధృతం చేస్తామని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ హెచ్చరించారు. వినతిపత్రం అందించిన వారిలో తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా నాయకులు పరమేశ్వర ఆచారి, నందిమల్ల రాములు, సాయి లీల, గంధం గట్టయ్య, మహేష్ పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్ అందజేయాలి : కలెక్టర్



వనపర్తి : పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్‌షిప్ ప్రతి విద్యార్థికి అందజేసే బాధ్యత అధికారులపై ఉందని అదనపు కలెక్టర్ వేణు గోపాల్ అన్నారు. శుక్రవారం ఐడీఓసీ సమా వేశ మందిరంలో పోస్ట్‌మెట్రిక్స్ స్కాలర్షిప్ రిజి స్ట్రేషన్‌లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీలకు సంబంధించిన పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్షిప్స్‌లో మిగిలిపోయిన అభ్యర్థుల రిజిస్ట్రేషన్లు ఈ నెల 28 లోపు పూర్తి చేయాలన్నారు. కళాశాలల ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. సమావేశంలో డీఎస్ సీడీఓ, డీబీసీడీఓ, డీఎండ బ్ల్యూఓ, డీఐఈఓ, కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు రానివ్వొద్దు

- అధికారుల సమీక్షలో కలెక్టర్





నవతెలంగాణ - వనపర్తి

జిల్లాలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో మన ఊరు - మనబడి, రహదారులు భవనాలు, విద్యుత్ శాఖ, నీటిపారుదల తదితర అంశాలపై ఆయా శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎలక్ట్రిసిటీ కోఆర్డినేషన్ డిపార్ట్మెంటతో మాట్లాడుతూ విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు.వనపర్తి పట్టణంలో కరెంటు సమస్య రాకుండా చూడాలన్నారు. అలాగే నీటిపారుదల శాఖకు సంబంధించిన పనులు ఎంతవరకు జరుగు తున్నా యని అడిగి తెలుసుకున్నారు. కెనాల్ పనులు, ఆన్ గోయి ంగ్ పనులు పూర్తి చేయాలన్నారు. కెనాల్ పనులు ప్రగతిలో ఉన్నాయని త్వరలో పూర్తి చేస్తామని ఇరిగేషన్ ఎస్ ఈ కలెక్టర్‌కు వివరించారు. అనంతరం మన ఊరు - మనబడి కార్యక్రమం ద్వారా 56 పాఠశాలలలో ప్రగతి పనులు ఎంతవరకు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. మండలాల వారీగా ఇంజినీరింగ్ అధికారులు ఈ నెలాఖరులోపు టాయిలెట్లు, కిచెన్ షెడ్స్, కాంపౌండ్ వాల్, కలరింగ్ తదితర పనులు ఈ నెలాఖరుకు పూర్తి చేస్తామని కలెక్టర్‌కు తెలిపారు. రహదారులు, భవనాల శాఖపై సమీక్ష నిర్వహించి బైపాస్ రోడ్డు పనులు ఏ విధంగా జరుగు తున్నాయని ఆరా తీశారు. ఇంకా మెడికల్ కళాశాల, హాస్టల్ భవన నిర్మాణ పనులుపై సమీక్షించారు. ఇంజినీరింగ్, పంచాయతీరాజ్ శాఖలు ప్రయారిటీ గల పనులపై దృష్టి సారించి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో , జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు పీఆర్, ఆర్ అండ్‌బీ ఇరిగేషన్, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ ఇంజినీర్లు, ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవ తెలంగాణ - వనపర్తి

హైదరాబాద్, మహబూబ్ నగర్, రంగారెడ్డి ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా అమలైన ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో వార్తాపత్రికలు, ఇతర మాధ్యమాలలో ప్రభుత్వ ఖజానా ఖర్చుతో ఉపాధ్యాయులను ప్రభావితం చేసే విధాన ప్రకటనలు, కార్యక్రమాలకు సంబంధించిన ప్రకటనలను నిలిపివేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. ఎన్నికల సమయంలో పక్షపాతం కోసం అధికారిక మాస్ మీడియాను దుర్వినియోగం చేయరాదని కలెక్టర్ సూచించారు. రాజకీయ వార్తల కవరేజీ, అధికారంలో ఉన్న పార్టీ అవకాశాలను మెరుగుపరిచే ఉద్దేశంతో విజయాలకు సంబంధించిన ప్రచారం, వంటి ప్రకటనలు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రసారం కోసం ఏదైనా ప్రకటన ఇప్పటికే విడుదల చేయబడి ఉంటే, అది తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. అలాంటి ప్రకటనలు ఏ వార్తాపత్రికలు, మ్యాగజైన్‌లు మొదలైనవి శుక్రవారం నుంచి ప్రింట్ మీడియాలో, ఒకవేళ ఇప్పటికే ఇవ్వబడిన ప్రకటనలు ఉన్నా వెంటనే ఉపసంహరించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

శాంతిభద్రలకు సహకరించాలి : ఎస్ఐ

- ఎస్ఐని సన్మానించిన సీపీఎం మండల కమిటీ



నవతెలంగాణ - పెబ్బేరు

శాంతిభద్రతలు కల్పించేందుకు ప్రజలు సహకరించాలని ఎస్ఐ జగదీష్ రెడ్డి కోరారు. శుక్రవారం పెబ్బేరు మండ లానికి నూతనంగా వచ్చిన ఎస్ఐ జగదీష్ రెడ్డిని సీపీఐ(ఎం) మండల కమిటీ నాయకులు స్వాగతం పలుకుతూ పూలమాల, శాలువాతో సన్మానించా రు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడారు. సీపీఐ(ఎం) ఉమ్మడి గ్రామాల మండల కార్యదర్శి ఎండీ పెద్ద ఖాజా, మాజీఎంపీటీసీ బాలయ్య, సీఐటీయూ పెబ్బేరు మండ లం కన్వీనర్ శాంతమూర్తి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దేవన్న వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి డాక్టర్ జయరమ్‌లు పాల్గొని మాట్లాడుతూ బలం, బలగం లేని అభాగ్యులకు, న్యాయం చేయాలని అభిప్రాయపడ్డారు. హైవే పై రాత్రి పూట దొంగల ముఠాలను అరికట్టాలని, రోడ్‌కు అటూఇటూ ఉన్న రైతుల పంపుసెట్లను రాగి సర్వీస్ వైర్ల దొంగలను గుర్తించి పట్టుకోవాలన్నారు. అదేవిధముగా అసాంఘిక కార్యకలాపాలు విచ్చలవిడిగా కొనసాగిస్తుండటంతో పాదచారులు, అమాయకుల ప్రాణాలు పోతున్నాయని అక్కడక్కడ పొదల చాటున మద్యం సేవించి నేరాలు, ఘోరాలకు పాల్పడుతున్న వారిపై నిఘా ఉంచాలని సీపీఎం బృందం కోరారు.

పోటీ పరీక్షల పుస్తకాల పంపిణీ



కొత్తకోట : జె.ఎస్ రాములు ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కొత్తకోట పట్టణంలోని ఎస్సీ కాలనీలో విద్యార్థులు, నిరుద్యోగు లకు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చిన్నచింతకుంట తాహసీల్దార్ జె.సువర్ణ రాజు మాట్లాడుతూ ఉన్నత విద్య, ఉద్యోగాల ద్వారానే దళితుల కు సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి ఉద్యోగం సాధించే లక్ష్యంగా కష్టపడి చదవాలని అన్నారు. అదేవిధంగా పోటీ పరీక్షలలో విజయం సాధించాలంటే ఆంగ్ల భాషలో నైపుణ్యం సాధించాలని ఉపాధ్యాయులు అమృత రాజు అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె.భక్తరాజు, పీ.శేఖర్, జె.ఎస్.ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు సతీష్ రాజు, మహిమ రాజు, శ్యాం కుమార్, దయానంద రాజు తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోటలో పీఆర్టీయూటీఎస్ ప్రచారం



కొత్తకోట : ఎమ్మెల్సీ ఎలక్షన్స్ ప్రచారంలో భాగంగా శుక్రవారం కొత్తకోట మండలం పాలెం, అమడబాకుల, కొత్తకోట జెడ్పీహెచ్ఎస్ లో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి ప్రచారం నిర్వహించారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఉపాధ్యాయులను కోరారు.కార్యక్రమంలో జిల్లాగౌరవ అధ్యక్షులు సూరచంద్రశేఖర్, స్టేటస్‌అధ్యక్షులు సూరసత్యనారాయణ, భక్తరాజ్,లక్ష్మణ్,ప్రాసకార్యదర్శి సునీల్‌కుమార్,సంబారిబాలరాజు, శ్రీశైలం లక్ష్మయ్య, రామచంద్రయ్య,శివకుమార్,కొత్తకోట మండలఅధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గౌరవ అధ్యక్షుడుసత్యనారాయణ, గోవిందు, గోపా ల్, సత్యనారాయణ, చంద్రశేఖర్, రాజిరెడ్డి ఆంజనేయులు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

వీపనగండ్ల : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో మండల వైద్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పాఠశాలలోని 45 మంది విద్యార్థులకు డాక్టర్ వంశీకృష్ణ సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల , వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు విద్యార్థినులకు వివరించారు. కార్యక్రమంలో కస్తుర్బాగాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ స్వప్న పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్ అందించాలి

- సీపీఐ నాయకులు
- కళ్లకు గంతలు కట్టుకొని నిరసన



నవ తెలంగాణ - వనపర్తి

వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటం వద్ద నేలపై బైఠాయించి కోతలపై ఎర్రబట్టతో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. శ్రీరామ్‌లు మాట్లాడారు. సాగుకు 24 గంటలు అందిస్తామన్న హామీని నిలబెట్టుకోవాలన్నారు.కొంతకాలం 16 గంటలు ఇచ్చారని, తర్వాత 12 గంటలు, గత రెండ్రోజులుగా 9గంటలు కూడా ఇవ్వటం లేదని ఆరోపించారు. రాష్ట్ర విద్యుత్ సీఎండీ ప్రభాకర్ రావు 12 గంటలే త్రీఫేస్ కరెంటు సరఫరా ఉంటుందని ప్రకటించారని, ప్రభుత్వం సభల్లో, ప్రకటనలలో 24 గంటల పాటు ఇస్తున్నామని చెప్పుకోవటం విడ్డూరంగా ఉందన్నారు. శుక్రవారం కేతేపల్లి సబ్‌స్టేషన్ వద్ద స్వచ్ఛందంగా రైతులు రాస్తారోకో చేపట్టినట్లు గుర్తు చేశారు. రాత్రి 11 గంటల నుంచి తెల్లవారుజామున ఐదున్నర గంటలవరకు, ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు సాగుకు కరెంటు ఇస్తున్నామని విద్యుత్ అధికారులు చెబుతున్నా, ఎప్పుడు కరెంటు వస్తుందో పోతుందో తెలియని పరిస్థితినెలకొందని రైతులు వాపోతున్నారన్నారు. పగటి పూట పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. వేసవి రాకముందే ఈ పరిస్థితి ఉంటే వేసవిలో పరిస్థితి ఏమిటని రైతులు భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరంగా విద్యుత్ అందించాలని లేనిపక్షంలో రైతులతో సబ్ స్టేషన్ల వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, సీపీఐ పట్టణ కార్యదర్శి జే రమేష్, నాయకులు అమ్మగాళ్ల రమణ, జి.వంశీ , వెంకటమ్మ ,బాలరాజు విద్యార్థి నాయకులు ప్రసాద్, భాను సాగర్ ,విజయ్, వెంకటేష్‌లతో పాటు, తదితరులు పాల్గొన్నారు.



కొత్తకోటలో..

సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా

కొత్తకోట : సాగుకు నిరంతర విద్యుత్‌ను అందించాలని బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ జిల్లా ప్రెసిడెంట్ భీమన్న నాయుడు కోరారు.శుక్రవారం కొత్తకోట మండలం కానాయపల్లి సమీపంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం కొత్తకోట చౌరస్తాలో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్యేక రాష్ట్రంలో రైతులకు 24 గంటలపాటు ఉచితంగా కరెంటు ఇస్తున్నానని గొప్పలు చెప్పుకుంటున్న సీఎం కేసీఆర్ రైతులను మోసం చేస్తూ ప్రస్తుతం ఉదయం6గంటలు రాత్రికి 6గంటలు చొప్పున 12 గంటల పాటు విద్యుత్ సరఫ రా చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి నియోజకవర్గంలో రైతులు ఇబ్బందులు పడుతుంటే మంత్రికి కనిపిం చడం లేదా అని ప్రశ్నించారు. రైతులకు ఇదివరకు మాదిరిగా విద్యుత్ సమస్యలు తలెత్తకుండా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం విద్యుత్ ఏఈ కి వినతిపత్రం అందజేశారు.

హామీలను నెరవేర్చాలి

- జిల్లా అధ్యక్షుడు బాల్యానాయక్



పాన్‌గల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ గిరిజన సంఘం సంఘం జిల్లా అధ్యక్షులు బాల్యానాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించనున్న తెలంగాణ గిరిజన సంఘం జిల్లా రెండో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను తెలంగాణ గిరిజన సంఘం సంఘం జిల్లా అధ్యక్షులు బాల్య నాయక్ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లా రేవల్లి మండలంలోని కేశంపేట , పాత తండా , కొత్త తండాలో పర్యటించి కరపత్రాలను విడుదలచేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ సబ్ ప్లాన్‌ను అమలు చేయాలన్నారు. గిరిజన బంధు వర్తింపు చేయాలని, ఎస్సీ ఎస్టీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. తండాలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా గుర్తించి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. గిరిజనులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు . జిల్లా రెండో మహాసభల్లో గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హరిశంకర్, గిరిజన సంఘం నాయకులు రాములు నాయక్, పిక్ల నాయక్ శంకర్ నాయక్, నాను నాయక్ , బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతులు కల్పించాలి : రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య



నవ తెలంగాణ - వీపనగండ్ల

పండిట్ పీఈటీలకు పదోన్నతులు కల్పించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య డిమాండ్ చేశారు.శుక్రవారం వీపనగండ్ల మండలంలోని గోవర్ధనగిరి, బొల్లారం, వీపనగండ్ల ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రంగారెడ్డి , హైదరాబాదు ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి ఎన్నికల బరిలో నిలిచిన టీఎస్ యూటీఎఫ్ అభ్యర్థి పాపన్న మాణిక్య రెడ్డికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 11 వేల పైగా పండిట్ పీఈటీ పోస్టులు అప్ గ్రేడియేషన్ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా నేటికీ అమలు చేయలేదన్నారు. పదో న్నతులు, బదిలీలు చేప ట్టాలని డిమాండ్ చేశారు. ఎరుకుపోయిన బకాయిల బిల్లులను చెల్లిం చాలన్నారు. ఖాళీగా ఉన్న 20,000 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నియామకాల ప్రక్రియ కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు డీ. కృష్ణయ్య, రవి ప్రసాద్ గౌడ్, జిల్లా కార్య దర్శి శ్రీనివాసులు, మండల అధ్యక్షుడు బాలేశ్వర్, నాయ కులుకృష్ణ, రాజు, రామచందర్. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం

ఆత్మకూర్ : ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపురం గ్రామ ంలో కురువ నరసింహులు మృతి చెందాడు. ఈ విషయం తెలుసు కున్న వార్డు కౌన్సిలర్ చెన్నయ్య బాధిత కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అనం తరం అంత్య క్రియల ఖర్చుల నిమిత్తం రూ. ఐదు వేల ఆర్థిక సాయం అంద జేశారు.కార్యక్రమంలో ఎల్ఐసీ శ్రీశైలం,అల్లిమోహన్ , అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రులకు కృతజ్ఞతలు

- వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్



వనపర్తి : వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తానని అసెంబ్లీలో తీర్మానం చేయడంపై సీఎం కేసీఆర్ మాట నిలబెట్టుకున్నాడని వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రవేట్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కావలి బాలస్వామి నాయుడు మాట్లాడారు. పలు వాల్మీకి బోయ, పెద్ద బోయ, కిరాతక, కాయితి, లంబాడ కులాలను వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ ప్రభుత్వం శుక్రవారం బిల్లును ప్రవేశపెట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్, మంత్రి నిరంజన్ రెడ్డి, మంత్రి శ్రీనివాస్ గౌడ్లకు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలందరికీ ధన్యవాదాలు తెలిపారు.వాల్మీకి జయంతికి అధికారికంగా సెలవు ప్రకటించాలన్నారు.వచ్చే మార్చి, ఏప్రిల్‌లో పార్లమెంట్ సమావేశాల్లో పార్లమెంటుపై ఒత్తిడి తెచ్చి ఎస్టీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించాల్సిన బాధ్యత కూడా సీఎంపై ఉందన్నారు. సీఎం కేసీఆర్ వెంబడే వాల్మీకి బోయలు ఉంటారన్నారు. మహర్షి వాల్మీకి చిత్రపటం పక్కన కేసీఆర్ చిత్రపటాన్ని కూడ పూజిస్తామని చెప్పారు. ఆ మేరకు బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్లో ఎస్టీ రిజర్వేషన్‌ను ఆమోదించాలన్నారు. లేని పక్షంలో బీజేపీ ప్రభుత్వానికి వాల్మీకి బోయలు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం జిల్లా యువ నాయకులు బుసిరెడ్డి స్వామి, పరమేష్ నాయుడు, వెంకటేష్ నాయుడు పాల్గొన్నారు.

సహకార సంఘాలతోనే ఆర్థికాభివృద్ధి

- ఐఎంసీ హైదరాబాద్ డైరెక్టర్ తంగిరాల



వనపర్తి : మత్స్య కార్మిక సహకార సంఘాలను ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఐ ఎం సీ డైరెక్టర్ తంగిరాల అన్నారు. శుక్రవారం మత్స్య శాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా పరిధిలోని నాగవరం రైతు వేదికలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ కో ఆపరేటివ్ మేనేజ్మెంట్ హైదరాబాదు వారి అధ్వర్యంలో టీఎస్సీఓ ఎఫ్ సౌజన్యంతో మత్స్యకారులకు మత్స్య పారిశ్రామిక సహకారసంఘాల నిర్వహణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐఎం సీ హైదరాబాద్ డైరెక్టర్ తంగిరాల ముఖ్యఅతిథిగా హాజరై మత్స్యకారులకు తగుసూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మార్కెటింగ్ చైర్మన్ రమేష్ గౌడ్, జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్. ఎ. రహమాన్ , కోఆపరేటివ్ సీనియర్ ఇన్స్పెక్టర్ కురుమూర్తి , వార్డ్ మెంబర్ లక్ష్మి నారాయణ , మత్స్యకార జిల్లా కార్యదర్శి పుట్ట బాల్ రాజు, వివిధ మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, సభులు, మత్స్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో రంగినేని అభిలాష్‌రావు



వీపనగండ్ల : మండలంలోని వల్లభాపురం గ్రామంలో శుక్రవారం జరిగిన వివాహ వేడుకల్లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన యూత్ కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ ఆహ్వానం మేరకు రవీందర్‌మంజుల వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని రాస్తారోకో



కల్వకుర్తి: వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు రోడ్డెక్కారు. శుక్రవారం మండలం తాండ్ర గేటు వద్ద హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారిపై రైతులు రాస్తారోకోకు దిగారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులు రాస్తారోకో చేపట్టారు. దాదాపు గంటకుపైగా జాతీయ రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి విద్యుత్ అధికారులకు వ్యతిరేకంగా పెద్దపెట్టిన నినాదాలు చేశారు. ఈ సం దర్భంగా విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. వ్యవ సాయానికి 24గంటల కరెం టు ఇస్తున్నామని సీఎం కేసీఆర్ ఒకవైపు ప్రకటిస్తుంటే ఇక్కడ మాత్రం రోజుకు 12గంటల విద్యుత్ సక్రమంగా సరఫరా కావడం లేదని ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో అనేక ధగ్రామాల్లో లో వోల్టేజ్ సమస్య కారణంగా పంట లు రెండు ముఖం పట్టాయన్నారు. రాస్తారోకో వద్దకు పోలీసులు రంగ ప్రవేశం చేసి రైతులకు నచ్చచెప్పే ప్రయత్నం చేయగా పోలీసులకు రైతుల మధ్య కొద్దిసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. వ్యవసాయానికి 24 గంటల కరెంటు సరఫరా చేసి పంటలను కాపాడాలని నినాదాలు చేశారు.

పల్లె పల్లెకు కాంగ్రెస్



నవతెలంగాణ-కోడేరు

మండలంలోని బావాయిపల్లిలో శుక్రవారం నిర్వహించిన హాత్ సేహాత జోడో యాత్ర కార్యక్రమంలో భాగంగా టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర రావు ప్రతి ఇంటింటికీ తిరుగుతూ నాడు కాంగ్రెస్ చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. కాంగ్రెస్‌తోనే దేశ భవిష్యత్ అని ప్రజలకు తెలియజేస్తూ వారి సా ధకబాధకాలను పంచుకున్నారు. జోడోయాత్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపి కాంగ్రెస్ అభ్యున్నతికి కృషిచేద్దామని ఆయన పిలు పునిచ్చారు. ఈ పాదయాత్రలో మండల కాంగ్రెస్ నాయకులు కిరణ్‌కుమార్, మిద్దె శాంతయ్య, ఎల్లారెడ్డి ఆయా గ్రామాల కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు, వివిధ మండలాల అధ్యక్షులు వివిధ గ్రామాల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ బండ ప్రకాష్‌ను కలిసిన వెంకటయ్య

నవ తెలంగాణ -వెల్దండ



మండల పరిధిలోని చెరుకూరుకి చెందిన ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు నూకం వెంకటయ్య శుక్రవారం ఎమ్మెల్సీ బండ ప్రకాష్‌ను మ ర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూకం వెంకటయ్య ము దిరాజ్ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ బండ ప్రకాష్‌కు వినతిపత్రం అందజేశారు. ముదిరాజ్ కులస్తులకు ఆర్థికంగా రాజకీయంగా అండగా ఉండాలని కోరారు. అనంతరం బండ ప్రకాష్‌ను శాలువా కప్పి పుష్పగుచ్ఛం అం దజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాదులు పాండు ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

పలు అభివృద్ధి పనుల్లో పాల్గొన్న జెడ్పీటీసీ

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలోని మహాసముద్రంలో శుక్రవారం తాగునీటి కోసం పైపులైన్‌కు జెడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్యయాదవ్ భూమి పూజ చేశారు. అదేవిధంగా మారడమాన్ దిన్నేలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అదే గ్రామాల్లో వివాహవేడుకకు జెట్టి శ్యాంసుందర్ ఆహ్వానం మేరకు ఆమె కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కా ర్యక్రమంలో మహాసముద్రం సర్పంచ్ గట్టయ్య, మాజీ సర్పంచ్ జక్కుల నరసింహ, గ్రామ ఉప సర్పంచ్ శ్రీధర్‌రావు, టీఆర్ఎస్ నాయకులు గా లిరెడ్డి, బోదాసు నిరంజన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పసుపు కొట్టే కార్యక్రమానికి తరలిన మహిళలు

నవతెలంగాణ - తిమ్మాజీపేట

సామూహిక వివాహాల సందర్భంగా నాగర్‌కర్నూల్ పట్టణంలో శుక్రవారం జరిగిన పసుపు కొట్టే కార్యక్రమానికి తిమ్మాజీపేట మండలానికి చెందిన మహిళలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. అదేవిధంగా మహిళా ప్రజాప్రతినిధులు మాజీ మహిళ ప్రతినిధులు మెహందీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రిజనార్దన్ రెడ్డి జమున దంపతులతో పాల్గొని నృత్యాలు చేశారు. ఎంజెఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నాగర్కర్నూల్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సామూహిక వివాహ మహోత్సవాలు జరగనున్నాయి. శుక్రవారం మహిళలచె పసుపు కొట్టే కార్యక్రమం నిర్వాహకులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ డైరెక్టర్ మాజీ సర్పంచ్ కవిత, ఎంపీటీసీ సభ్యులు లీలావతి, భాగ్యమ్మ, సర్పంచ్ మనెమ్మ రాణమ్మ, మాజీ ఎంపీపీ జయలక్ష్మి, మాజీ జెడ్పీటీసీ సువర్ణ పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ గడ్డిగో పుల కురుమయ్య, బొక్కలయ్య గార్ల ఆహ్వానం మేరకు శుక్రవారం టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు వివాహవేడుకల్లో పాల్గొని నూతన వధూవరులు శివ, లక్ష్మిలను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఒలంపియాడ్ పరీక్షలలో బ్రిలియంట్ విద్యార్థుల ప్రతిభ

నవ తెలంగాణ -కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి పట్టణంలోని బ్రిలియంట్ పాఠశాల విద్యార్థులు సైన్స్ ఒలంపియాడ్ పరీక్షలలో సత్తా చాటారు. సీవీ రామన్ సైన్స్ ఒలంపియాడ్ పరీక్షలు ఇటీవల నిర్వహించారు. ఈ పరీక్షలలో పాఠశాలకు చెందిన ఆరోతరగతి విద్యార్థిని సిద్రామనబీన్, ఏడోతరగతి విద్యార్థిని సాత్వికరెడ్డి ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థినులను హెచ్ఎం రేణుధర్, ఉపాధ్యాయులు సందీప్, యాదగిరి, దివ్య, తులసి అభినందించారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి జూపల్లి



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన వివాహ వేడుకలకు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. గుంత రాములు ఆహ్వానం మేరకు సాయి కుమార్ వివాహ వేడుకలోను అదేవి ధంగా గడ్డి కోపుల మాజీ సర్పంచ్ సుల్తాన్ అమ్మ కురుమయ్య ఆహ్వానం మేరకు శివ, లక్ష్మీ నూతన వధూవరులను అక్షంతలు వేసి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతో పాటు సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వరరెడ్డి, వార్డ్ మెంబర్ ఎల్లయ్య, గడ్డికోపుల కురుమయ్య, మాజీ ఎంపీపీ రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గంగాదారి శ్రీశైలం

నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని రాచూర్ గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా గంగదారి శ్రీశైలం ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం రాచూర్‌లో ముదిరాజ్ కులస్తుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముదిరాజ్ మండల మహాసభ అధ్యక్షుడు మల్లేష్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గంగదారి శ్రీశైలం ముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా రాస్కె నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా గంగాదారి రమేష్ ముదిరాజ్, కో-శాధికారిగా చెట్ల శ్రీశైలం ముదిరాజ్, ఉప కో-శాధికారిగా గంగా దారి శేఖర్ ముదిరాజ్, సహాయ కార్యదర్శిగా పలమోని యాదగిరి, కార్యవర్గ సభ్యులుగా కమలయ్య, కృష్ణయ్య, ఆంజనేయులు, చంద్రమౌళి, నరసింహ, ఎల్లయ్య, చంద్రయ్య, బాలకిష్టయ్య, విష్ణు, చంద్రయ్య, గోపాల్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం మండల నాయకులు కృష్ణ ముదిరాజ్, ఎర్ర శ్రీనివాస్, బొక్కల శ్రీనివాస్, బాలరాజు, గణేష్, రమేష్ ముదిరాజ్ ప్రహలాద్ ముదిరాజ్, బాలకృష్ణ, రాచూర్ గ్రామ సంఘం నాయకులు నరసింహ, జంగయ్య, జగదీష్, కృష్ణయ్య, సాంబ తదితరులు పాల్గొన్నారు.



సామూహిక వివాహాలకు భారీ ఏర్పాట్లు





- ఎంజెఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 220 మండపాలు
- తిలకించేందుకు వచ్చే బంధుమిత్రులకు సకల సదుపాయాలు

నవ తెలంగాణ- కందనూలు

సాధారణంగా సామూహిక వివాహాలను ప్రముఖ పుణ్యక్షేత్రాలైన తిరుపతి, శ్రీశైలం, అన్నవరం, యాదాద్రి భువనగిరి లాంటి ఆలయాల్లో ఎక్కువగా చూస్తూ ఉంటాం. కానీ ఒక ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే సామూహిక వివాహాలను చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. ఇలాంటి ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా సామూహిక వివాహాలు నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రంలో నిర్వహించబడుతున్నాయి. ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి స్థాపించినటువంటి ఎంజేఆర్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ సామూహిక వివాహాలు జరగనున్నాయి. ఫిబ్రవరి 12న నిర్వహించే ఈ సామూహిక వివాహాలకు జిల్లా కేంద్రంలోని జెడ్పీహైస్కూల్ పాఠశాల ఆవరణ వేదిక కానుంది. 225మంది జంటలు ఈ సామూహిక వివాహాల్లో ఒకటి కానున్నాయి. ఇందుకోసం ట్రస్ట్ నిర్వాహకులు భారీఎత్తున ఏర్పాట్లు చేశారు. సుమారు 900 ఫీట్లపొడవుగల పెళ్లి పందిరి స్టేజీని ఏర్పాటు చేశారు. ఈ పెళ్లి పందిరి స్టేజీలో ఒక్కొక్క పెళ్లిపందిరి ఆవరణలో పెళ్లికూతురు, పెళ్లికుమారుడు వీరితోపాటు 8మంది కూర్చొని వివాహం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేపట్టారు. వీటితోపాటు వివాహాలను తిలకించేందుకు వచ్చే బంధుమిత్రులకు సకల సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు భారీగా టెంట్లను వేశారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎండవేడిమిని తట్టుకునే విధంగా ఈ టెంట్ల నిర్మాణం చేపట్టారు. వీటితోపాటు వివాహాలకు హాజరైన ప్రతిఒక్కరికీ భోజన సదుపాయాలు కల్పించేందుకు లహరి గార్డెన్లో అద్భుతమైన విందులు ఏర్పాటు చేశారు. ఇప్పటికే పెళ్లి కుమారుడు పెళ్లికూతురు కుటుంబ సభ్యులకు కావాల్సినటువంటి పట్టు బట్టలను సమర్పించారు. ఈ వివాహ మహోత్సవాలకు నియోజకవర్గం మొత్తం ఆహ్వాన పత్రికలను ఇంటింటికీ తిరిగి ఎన్టీఆర్‌ట్రస్ట్ నిర్వాహకులు ఆహ్వానించారు. శుక్రవారం నూతన దంపతులకు మహేంది కార్యక్రమం సాయంత్రం పసుపు దంచు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నూతన వధూవరులు, ప్రజా ప్రతినిధులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పక్కా ఇల్లు

- ప్రజా సమస్యల పోరాటంలో తానే ముందుంటా
- మాజీమంత్రి నాగం జనార్దన్ రెడ్డి



నవతెలంగాణ - తిమ్మాజీపేట

గతంలో పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం బతుకుదెరువు కోసం ఇచ్చిన భూములను కేసీఆర్ ప్రభుత్వం వారి భూములను గుంజుకోవడం సోచనీయమని మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగం జనార్దన్ రెడ్డి ఆరోపించారు. మండలంలోని పోతిరెడ్డిపల్లిలో శుక్రవారం హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకుదెరువు కోసం ఇందిరాగాంధీ ఆయాంలోని కాంగ్రెస్ ప్రభుత్వం హక్కులు కల్పించి ఇచ్చిన భూములను కెసిఆర్ ప్రభుత్వం భూములను లాక్కొని ఇబ్బంది గురిచేస్తుంది అన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా వస్తుందని తిరిగి మీ భూములు మీకు ఇప్పించే బాధ్యత తాము తీసుకుంటామన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక ఏ ఒక్క వర్గానికి చెందిన ప్రజలు సంతోషంగా లేరని ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేసీఆర్ ప్రభుత్వం వారికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. గైరాన్ సీలింగ్ భూములను లాక్కునే హక్కు టీఆర్ఎస్ ప్రభుత్వానికి లేదన్నారు. తెలంగాణ వచ్చాక తమ బతుకులు బాగుపడతాయి అన్న ప్రజలకు అడి ఆశలే మిగిలాయన్నారు. తెలంగాణలో గాని చివరకు సొంత గ్రామంలో గాని ఎక్కడ కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఈ కేసీఆర్ ప్రభుత్వం కట్టించలేదన్నారు. పక్క ఇల్లు మంజూరు కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాల్సిందేనని ఆయన అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం వచ్చాక ఎక్కడైనా ఒక ప్రాజెక్టు నిర్మించారా అని ఆయన ప్రశ్నించారు. ప్రాజెక్టులన్నీ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించినవే అన్నారు. రైతుబంధు ఇస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం మద్యం రేట్లు పెంచి సామాన్యుడిని తాగేందుకు ప్రోత్సహిస్తుందన్నారు. ఇచ్చేది ఆయిదు వేలు మాత్రమే కానీ సామాన్యుల నుంచి వేల రూపాయలు దండుకుంటున్నారనే ఆయన ఆరోపించారు. అంతకుముందు బస్టాండ్ ఆవరణలో పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. డప్పులతో ఆయనకు నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అర్థం రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్ల గౌడ్, మాజీ అధ్యక్షుడు ఉస్మాన్, ఎంపిటిసి సభ్యుడు తిరుపతయ్య, గ్రామ అధ్యక్షుడు రాములు, ప్రధాన నాయకులు పాండు, నాగసాయిలు, బుచ్చిరెడ్డి, సర్పంచ్ నరసింహరెడ్డి, మాజీ సర్పంచ్ యాదయ్య చంద్రమౌళిగౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌ను సవరించాలి

- తెలంగాణ రైతు సంఘం డిమాండ్



కోడేరు: కేంద్ర బడ్జెట్ ని సవరించాలని తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్‌లు మాట్లాడుతూ.. 2023- 24 ఆర్థిక సంవత్సరంకోసం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ కుబేరులు, సంపన్నుల కోరిక మేరకు రూపొందించినట్టుగా స్పష్టమవుతున్నదని అన్నారు. ఈ బడ్జెట్ రైతులు, పేదలు, కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉందని, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి బడ్జెట్ కేటా యింపులు తక్కువగా ఉన్నాయని ఆయన విమర్శించారు. ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతుధరలను (ఎంఎస్‌పీ) అమలు చేయ డానికి కేంద్రం నిరాకరించిందన్నారు. రైతుల కష్టాలను తగ్గించ డంకోసం ఎంఎస్‌పీ చట్ట పరమైన హామీని నిలబెట్టుకోలేదన్నారు. కార్పొరేట్ అనుకూల మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకోవాలని రైతులు పోరాటం చేసిన విషయం తెలిసిందే. ఈ ఉద్యమం కారణంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీవ్ర అవమానానికి గురైందన్నారు. దానికి ప్రతీకారంగా గ్రామీణ ఉపాధిహామీ, ఆహారభద్రత, ఎరువుల సబ్సిడీ మొదలైన వాటిపై భారీగా కోత విధించినట్టుగా కేంద్ర బడ్జెట్ ప్రతిని చూస్తే అర్థమవుతున్నదని అన్నారు. 2022- 23 బడ్జెట్‌లో కేంద్రం వ్యవ సాయం కోసం రూ. 1,24,000 (అంచనా) కోట్లు కేటాయించగా ఈ సంవత్సరం 1,15, 531.79 కోట్లు కేటాయించింది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధికి గత ఏడాది కేటాయించిన బడ్జెట్‌తో పోలిస్తే ఈ ఏడాది కేటాయింపులు పెంచలేదని, ఈ పథకం కోసం రూ.60,000 కోట్లు కేటాయింపులు చేసిందన్నారు. దాదాపు 12 కోట్ల మంది లబ్దిదారులకు 'కిసాన్ సమ్మాన్ నిధి' అందుతుందంటూ కేంద్రం చేసే వాదనలను పరిగణనలోకి తీసుకున్నా రూ.72,000 కోట్లు కేటాయించాలన్నారు. కానీ కేంద్రం అలా చేయలేదని, గత సంవత్సరం బడ్జెట్ మొత్తం 39 లక్షల 44 వేల కోట్లుగా ఉండగా ప్రస్తుత బడ్జెట్ 45,03,097 కోట్ల బడ్జెట్‌గా ప్రవేశపెట్టారని దీనివల్ల దేశవ్యాప్తంగా రైతులకు సాధారణమైన ప్రజానీకం కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేదని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు పి.శివశంకర్, రైతు సంఘం కమిటీ సభ్యుడు ఎండీ మాలిక్, రైతులు సాయిలు, శ్రీను, కురుమయ్య, వెంకటేష్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తి దారులకు అవగాహన

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి పట్టణంలోని పాల శీతలీకరణ కేంద్రంలో గురువారం పాల ఉత్పత్తి దారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ పాలఉత్పత్తి దారుల సంచాలకులు కవిత పాల్గొని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పాడి రైతులు నాణ్యమైన పాలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అధికపాల దిగుబడికి తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీడీ సత్యనా రాయణయాదవ్ మాట్లాడుతూ.. పాలనాణ్యత పెరగడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆయన ఉత్పత్తిదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మేనేజర్ యాకన్న, ఎంసీసీ అధ్యక్షుడు శ్రీనివాసులు, వివిధ గ్రామాల పాడి రైతులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పాలన దినోత్సవం

నవతెలంగాణ- కందనూలు

ప్రాథమికోన్నత పాఠశాల లింగసానిపల్లిలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్ర మానికి ప్రధానోపాధ్యాయులు గుడిపల్లి నిరంజన్ అధ్యక్షతన వహించారు. ఈ సమావేశానికి ఎంఈవో కే భాస్కర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులు నిజజీవితంలో ఉపాధ్యాయుడిగా కావడానికి కలలు కనాలని, కలను సహకారం చేసుకోవడానికి కష్టపడి చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడిగా మనోజ్, కలెక్టర్‌గా పావని, డీఈవోగా అనిత, మండల విద్యాశాఖ అధికారిగా ధనుంజయ్, డిప్యూటీ డీఈఓగా సువర్ణ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట నరసింహారెడ్డి, చలపతిరావు, శ్రీవాణి, అరుణ, సురేష్, యాదగిరి, నాగమ్మ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని పెద్ద కారుపాములలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించినట్లు ప్రధాన ఉపాధ్యాయుడు అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులుగా చరణ్, కలెక్టర్‌గా భారతి, ఎంఈవోగా సంధ్య, డిప్యూటీ డిఈవోగా వైష్ణవి, వీరితోపాటు 20 మంది విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించి వారి ప్రతిభను చాటారని ఆయన తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయ బృందం ఎస్ఎంసీ చైర్మన్ ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అంజయ్య, ఎస్ఎంసీ చైర్మన్ ఎండీ ఖలీల్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, సుదర్శన్, గోపాల్, మహమ్మద్, సత్యనారాయణ, అర్చన, ప్రభావతమ్మ, డాక్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



కందనూలులో..

అచ్చంపేట రూరల్: అమ్రాబాద్ మండలం దోమలపెంట పరిధిలోని ప్రభుత్వ ప్రాజెక్టు ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా కావ్య డీఈవోగా తేజ, ఆర్జెడిగా దినేష్ వ్యవహారించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి శారద, ఎంపీటీసీ బెజ్జం మల్లికార్జున్, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ లక్ష్మయ్య, ప్రధానోపాధ్యాయులు నాగయ్య, శ్రీమతి స్టెల్లా, ఉపాధ్యాయులు ఈశ్వర్, శ్రీధర్, శంకర్, ఆరేకంటి మల్లయ్య, శిరీష, కంప శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లిలో



అచ్చంపేట రూరల్‌లో

కొనసాగుతున్న కంటి వెలుగు పరీక్షలు



నవతెలంగాణ- కల్వకుర్తి

కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 643 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. మండల పరిధిలోని రఘుపతిపేట. పట్టణంలోని రాఘవేంద్ర కాలనీ, బలరాంనగర్ తదితర ప్రాంతాలలో కంటి వెలుగు శిబిరాన్ని నిర్వహించారు. కంటి పరీక్షలు నిర్వహించుకునేందుకు వృద్ధులు అధిక సంఖ్యలో హాజరవుతున్నారు. రాఘవేంద్ర కాలనీలో ఏర్పాటుచేసిన కంటి వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ సత్యం శుక్రవారం ప్రారంభించారు. రఘుపతి పేటలో 230 మందికి పరీక్షలు నిర్వహించి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

దళిత ద్రోహి అమార ప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ- అచ్చంపేట రూరల్

అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమార ప్రసాద్‌పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకో వాలని మాలమహానాడు రాష్ట్ర యువత అధ్యక్షుడు పెర్ముల రాజేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మాలమహానాడు సభ్యులతో కలిసి అచ్చంపేట పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్‌ను చంపి మరో గాడ్సే అయ్యే వాడిని అని సిగ్గుమాలిన మాటలు మాట్లాడిన దళితద్రోహి అమార ప్రసాద్‌పై కఠిన చర్యలు తీసుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత, గిరిజన ఉద్యోగ నాయకులు ఇమ్మడి బాలస్వామి, గాన్సిరాం, రతన్‌సింగ్, జైపాల్‌నాయక్, ధన్‌సింగ్, కల్ముల పర్వతాలు, సూర్య, ప్రేమ్‌నాయక్, పోల మల్లయ్య, బండ పల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ సూర్య ప్రతాప్‌గౌడ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

పేదల పెన్నిధి బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అనునిత్యం ప్రజాసేవకే అంకితమైన వ్యక్తి ఎంపీపీ సూర్య ప్రతాప్‌గౌడ్ మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగపూరి విష్ణు, సర్పంచులు పగడాల చిన్నయ్య, సత్యం ఏ వెంకటేశ్వర్‌డ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎంపీపీ సూర్య ప్రతాప్‌గౌడ్ జన్మదినం సందర్భంగా కేక్‌కట్‌చేసి బాణాసంచా కాల్చి వేడుకలను ప్రజా ప్రతినిధులు, ప్రధాన అనుచరులు, శ్రేయోభిలాషులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్‌లోని పేదలకు స్వీట్లు, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రవికుమార్, ఎంపీటీసీ దండు నరసింహ, ఉప సర్పంచులు మశన్న, మల్లేష్ యాదవ్, వార్డు సభ్యులు ఎల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బాద్య నాయక్, యువ నాయకులు బాలింగాచారి, జంగం పెద్దరాజు, నందు వెంకటరెడ్డి, కొల్లిఈశ్వర్, శ్రీనివాసులు, ఎల్లయ్య, పర్వతాలు, శ్రీనివాస్‌యాదవ్, నాగేంద్రం, బాలునాయక్, చంద్రశేఖర్, అంజనే యులు, ఈశ్వర, శ్రీదర్ రెడ్డి, జి నాగరాజు, ఎస్ మోహన్, డి నాగరాజు, సుదర్శన్ పాల్గొన్నారు.

14న విద్యుత్ డీఈ కార్యాలయం ఎదుట ధర్నా



తెలంగాణ- అచ్చంపేట రూరల్

విద్యుత్ శాఖలో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, ఉద్యోగులకు సంబంధించిన నూతన సవరణ వెంటనే చేపట్టాలని కోరుతూ ఈనెల 14న జిల్లా విద్యుత్ డివిజనల్ కార్యాలయం ఎదుట భోజన విరామం సమయంలో ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు జిల్లా సెక్రెటరీ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం అచ్చంపేట విద్యుత్ కార్యాలయం వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. ఆర్టిజన్ కార్మికుల విషయంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట తప్పారని ఇప్పటికి వారి సమస్యలు పరిష్కరించలేదన్నారు. ఈసారి వేతన సవరణలోనైనా ఆర్టిజన్ కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేష్, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్స్ విష్ణు, రంజిత్, బిజినపల్లి మండల సెక్రటరీ భరత్ కుమార్ రెడ్డి, నాగలక్ష్మి పాల్గొన్నారు

విద్యుత్ కోతలపై రైతుల ధర్నా..

- రెండు గంటల పాటు స్తంభించిన రాకపోకలు

నవతెలంగాణ - ఊరుకొండ

మండల కేంద్రంలోని కల్వకుర్తి - జడ్చర్ల జాతీయ రహదారిపై ఊరుకొండ సబ్‌స్టేషన్ పరిధిలో గత వారం రోజులుగా కరెంట్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పంటలు ఎండుతున్నాయని రైతులు ఆందోళన చెంది శుక్రవారం జాతీయ రహదారిపై పార్టీలకతీతంగా అన్నీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, రైతులు భారీ ఎత్తున రెండు గంటలసేపు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రెండుగంటల పాటు రాకపోకలు స్తంభించాయి. ఇప్పటికైనా ప్రభుత్వం తన తీరును మార్చుకొని ఎలక్షన్‌లో ఇచ్చిన మాట ప్రకారం 24 గంటల కరెంటు రైతులకు అందించాలని ఈ ధర్నా ద్వారా తెలంగాణ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని రైతులు కోరారు. తక్షణమే సంబంధిత అధికారులు వచ్చి సమస్యలను అతి త్వరలో పరిష్కరిస్తామని తెలియజేయడంతో రైతులు తమ ఆందోళన విరమించారు. కార్యక్రమంలో రైతులు, అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు: ఎస్పీ

నవతెలంగాణ- నారాయణపేట టౌన్



సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దని తస్మా జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు ప్రజలకు సూచించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోస పోయినచో వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేక డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు ప్రజ లు గురికావొద్దని ఎస్పీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పై స్థాయి అధికారుల ఫొటోలను వాట్సాప్ డీపీలుగా సైబర్ నేరగాళ్లు మా ర్చు కొని కిందిస్థాయి ఉద్యోగులను డబ్బులు పంపమని వాట్స్ అప్ మెసేజ్లు చేయ డం జరుగుతుందని, అలాంటి మెసేజ్లను నమ్మొద్దన్నారు. ఉన్నతాస్థాయి అధి కారులు ఎవరూ డబ్బులు అడగరని తెలిపారు. ఆన్లైన్ లోన్స్ గురించి యా ప్లను మీ ఫోన్లో డౌన్లోడ్ చేసినప్పుడు మీ ఫోన్లో ఉన్న అన్ని ఫోన్ నెంబర్లు ఫొటోలు వ్యక్తిగత వివరాలు యాప్ వారు అనుమతి లేకుండా తీసుకుంటారు. తర్వాత మీరు తీసుకున్న లోన్ తిరిగి కట్టిన ఎక్కువ డబ్బులు కట్టమని వివ రాలతో వేధింపులకు గురిచేస్తారు. కాబట్టి ఆన్లైన్ ఆప్స్ ద్వారా లోన్స్ తీసు కోరాదని తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

అక్టోబర్‌లోపు ఆస్పత్రి భవనం పనులు పూర్తి చేయాలి : కలెక్టర్

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

మండల పరిధిలోని అప్పంపల్లి సమీపంలో శుక్రవారం నూతన జిల్లా ఆస్పత్రి భవన నిర్మాణ పనులను కలెక్టర్ కోయశ్రీహర్ష పరిశీలించారు. నెలలోపు పూర్తిచేయాలని పనులలో వేగవంతంకోసం ఉన్న కూలీలను పెంచాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. నాణ్యతో కూడిన పనులు చేయాలని ఎక్కడ రాజీ పడే ప్రసక్తి లేదని అన్నారు. కలెక్టర్‌తోపాటు ఆసుపత్రి సూపర్డెంట్ రంజిత్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ద్యాప నిఖిల్ రెడ్డి



నవతెలంగాణ - ఊరుకొండ

మండలంలోని రేవల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ సభ్యుడు, రైతు రమేష్(39) కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్య చేసుకొని మృతి చెందారు. మండల కాంగ్రెస్ నాయకులు అయ్యుబ్ పాష ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, జననేత, పేదల పెన్నిధి ద్యాప నిఖిల్ రెడ్డి వెంటనే స్పందించి నిఖిలన్న యువసేన పేరిట రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ నగదును కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో రేవల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గేల్వలయ్య, వార్డు సభ్యులు తారకేశ్, కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య, శేఖర్, రాములు, జంగయ్య, రసూల్ యువసేన సభ్యులు మురళి, ఆమెర్, శ్రీకాంత్, కృష్ణ, ఆంజనేయులు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగు శిబిరం తనిఖీ

నవతెలంగాణ- తాడూరు

మండలంలోని కుమ్మెరలో కంటివెలుగు శిబిరాన్ని జిల్లా స్పెషల్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. మొత్తం 401మందికి పరీక్షలు నిర్వహించగా అద్దాలు 38 , ఆర్డర్ 17, ఆపరేషన్‌కు గుర్తించి, 20 మంది అని ప్రాథమిక అరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ సంతోష్, అభిరామ్ అధికారి దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో శిబిరం వైద్య అధికారి డాక్టర్ ఇస్మాయిల్ సూపర్వైజర్ రాజేశ్వరీ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఏఎన్ఎం రాజేశ్వరీ, సునీత పారిజాత, ప్రతిభా, శారద, శ్రావణ్, ఆశకార్య కర్తలు, సుమతీ, బాలమణి, సునీత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దత్తాత్రేయ ఉత్సవాలు

నవతెలంగాణ- మరికల్

మండలంలోని దత్తనగర్‌కాలనీలో శుక్రవారం దత్తాత్రేయ ఉత్సవాలు కుర్వకులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దత్తగురుకిష్టప్పస్వామి పాల్గొని మాట్లాడారు.. ప్రతి సంవత్సరం హెూమ కార్యక్రమం, మంగళహారతి, సాయంకాలం దత్తాత్రేయ డోల రోహణం గుడి నిర్మాణమైనప్పటినుంచి, ప్రతి సంవత్సరం కొనసాగిస్తున్నామన్నారు. అనంతరం తీర్థ ప్రసాదం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి మాదాసి కుర్వ పెద్దరాములు, పకీరప్ప వాలా రాములు, కృష్ణచైతన్య, ఉచ్చోళ్ల వెంకటేష్, టీలేర్ బుడ్డరా ములు, పట్నం సిద్దు, కిషోర్, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే సతీమణి



నవతలంగాణ- ధరూర్

గద్వాల నియోజకవర్గంలోని పలు వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులకు, అక్షింతలు వేసి ఆశీర్వదించిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి ఉమ్మడి జిల్లా కేటీఆర్ యువసేన ప్రధాన కార్యదర్శి కృష్ణ కుమార్ రెడ్డి , నూతన గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ,బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సమావేశం

నవతెలంగాణ -ఉండవల్లి

ప్రజా సమస్యలపై గౌరవ ఎంపీటీసీలు ప్రశ్నించే హక్కు ఉన్న మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా నిర్వహించారు. శుక్రవారం మానవపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కోట్ల అశోక్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. విద్యుత్ సమస్యలపై ఎంపీటీసీలు ప్రశ్నించారు. కరెంటు కోతల కారణంగా పంటలు ఎండిపోతున్నాయని మిషన్ భగీరథ నీళ్ల సక్రమంగా రావడం లేదని సభ దృష్టికి తీసుకువచ్చారు. అంగన్‌వాడీ సెంటర్లలోని ఆయా పోస్టులు భర్తీ చేయాలని, ఉపాధి పథకం కింద పనులు కల్పించాలన్నారు. సమావేశాలకు అధికారులు సమయ పాలన పాటించాలని ఎంపీడీవో రామారావు కోరారు. అధికారులు సకాలంలో రానందున సమావేశం ఆలస్యమైనట్లు తెలిపారు. మానవపాడు గురుకుల బాలికల పాఠశాల గట్టులో ఏర్పాటు చేసి నిర్వహించడంతో చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఉన్నతాధికారులు చొరవ తీసుకొని గురుకుల బాలికల పాఠశాలను మండల కేంద్రంలోని నిర్వహించాలని సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆత్మలింగారెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సోమన్న , కోఆప్షన్ సభ్యులు భాష, కళ్ల గోట్ల ఎపీఎస్ చైర్మన్ గజేంద్ర రెడ్డి , మండల శాఖ అధికారులు , పంచాయతీ కార్యదర్శులు , సర్పంచులు పాల్గొన్నారు.



మన ఊరు -మన బడి పనుల్లో వేగం పెంచండి

నవ తెలంగాణ -ఊట్కూర్

మనఊరు -మనబడి పనుల్లో వేగవంతం పెంచాలని జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ లియాకత్ అలీ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నిడుగుర్తి ఎంపీ యూపీఎస్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో కొనసాగుతున్న మనఊరు -మనబడి పనులను పరిశీలించి పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. 15రోజులలో ప్రారంభో త్సవానికి సిద్ధంగా ఉండాలని, పనులులో ఎటువంటి రాజీపడకుండా, పొరపాట్లు జరగకుండా పూర్తినాణ్యతతో కొనసాగించాలని సూచించారు. మిగతా పాఠశాలలకు ఒక ప్రేరణలా ఆధునీకరణ, గార్డెనింగ్ వంటి వాటికి రూపకల్పన చేయాలన్నారు. ఉపాధ్యాయులు తొలిమెట్టు లక్ష్యాలు సాధించేలా పాఠ్య ప్రణాళికలు రూపొందించుకొని పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ లియాకత్ అలితోపాటు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు పద్మ, సునీత, సుజాత, సలాం లియాకత్, శ్రీనివాస్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ, సబ్‌సెంటర్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



నవతెలంగాణ -ధరూర్

మన ఊరు - మన బడి కార్యక్రమం కింద ఎంపికైన పాఠశాలలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అంగన్‌వాడీ, సబ్ సెంటర్ల నిర్మాణ పనులను మార్చి నాటికీ పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కల్లెక్టరేట్ సమావేశం హాలులో పంచాయతీ రాజ్ ఎస్ఈ, డీఈ లు, ఎఈలు, ఎంపీడీవోలు, విద్యా శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు మన ఊరు - మనబడి కార్యక్రమం ద్వారా సూచించిన పనులను త్వరిత గతిన పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద 161 పాఠశాలలో టాయిలెట్లు, కిచెన్ షెడ్, కాంపౌండ్ వాల్ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన 24 పాఠశాలలకు గాను మూడు ప్రారంభిచుకున్నామని, ఇంకా ఐదు పాఠశాలలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మిగిలిన వాటిలో పనులు పూర్తి చేయాలన్నారు. మన ఊరు- మనబడి కార్యక్రమం కింద జిల్లాలో ఎంపికైన పాఠశాలలలో మరుగు దొడ్ల నిర్మాణం , అదనపు గదులు, తాగు నీరు, ఎలక్ట్రిసిటీ, కాంపౌండ్ వాల్ , కలరింగ్ పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. పాఠశాలలో మొ క్కలు నాటించాలని, పెయింటింగ్, పాత్ వే పనులు త్వరగా పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. స్కూల్ వారీగా పనులు పూర్తి చేసి ఆన్లైన్ రికార్డు నమోదు చేయాలన్నారు. ఎంపీడీఓలు తప్పని సరిగా పాఠశాలలను తనిఖీ చేసి పనులు పూర్త య్యేలా చూడాలన్నారు. జిల్లా లో పల్లె దవాఖాన నిర్మాణ పనులు, సబ్ సెంటర్ల వారీగా నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. ఇసుక సమస్య లేకుండా చూడాలని, కూలీల సమీకరణ ఉండాలని పేర్కొన్నారు. నర్సరీలలో మొక్కలకు నీళ్ల పెట్టడం చేస్తున్నారా లేదా పర్యవేక్షించాలని అన్నారు. ఆధార్ నమోదులో పెండింగ్ ఉన్న వాటిని పూర్తి చేయించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ్ చౌహాన్, పంచాయతీరాజ్ ఎస్ శివకుమార్, డీఈవో సిరాజుద్దీన్, శిశు సంక్షేమ అధికారి ముసాయిదా బేగం, అసిస్టెంట్ డీఆర్డీఏ నాగేంద్రం, డీఈ రవీందర్, ఏఈలు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వం

- వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ అసెంబ్లీ ఆమోదం



గట్టులో..



అలంపూర్‌లో..

నవ తెలంగాణ -గట్టు

వాల్మీకిబోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తూబడ్జెట్ సమావేశాల్లో తెలంగాణ ప్రభుత్వం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ఏకగ్రీవ తీర్మానం చేస్తూ కేంద్రా నికి మరోసారి పంపనున్నట్లు కేసీఆర్ వెల్లడించారు. అయి తే గతంలో అసెంబ్లీలో తీర్మానం చేసి పంపితే కేంద్ర ప్రభు త్వానికి పంపితే పట్టించుకోలేదని అయినా మరోసారి వా ల్మీకి బోయలను మరికొన్ని కులాలను ఎస్టీ జాబితాలో చేస్తు న్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా దశాబ్దాల కాలంగా వాల్మీకి బోయలు చేస్తున్న పోరాట కల నెరవేరిందని మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు తెలియజేశారు. అదేవి ధంగా తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినహామీని నిలబె ట్టుకుంది. గత కొంతకాలంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూ అన్నిరంగాలు వెనుక బడిన వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని చేస్తున్న కృషి ఫలించింది. ఈ సందర్భంగా జిల్లాలోని వాల్మీకి సోద రులు సీఎం కేసీఆర్, మంత్రులు, ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు.

అలంపూర్: వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకుగాను శుక్రవారం అసెంబ్లీలో తీర్మానంను ప్రవేశపెట్టారు. ఈ తీర్మానంను సభ్యులు ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చర్చేందుకుగాను అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టిన పట్ల అసెంబ్లీ లాబీలో సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే అబ్రహం ఆధ్వర్యంలో వాల్మీకి సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం కేసీఆర్‌ని కలిసిన వారిలో వాల్మీకి నాయకులు మాజీ జెడ్పీటీసీ మద్దిలేటి, లింగనవాయి ఎంపీటీసీ ధనుంజయ, జగన్మోహన్ నాయుడు, తిమ్మాపురం నారాయణ, రామానాయుడు, శివన్న తదితరులు ఉన్నారు.

ధరూర్ : వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా గద్వాల, అలం పూర్ ఎమ్మెల్యేలు, గట్టు తిమ్మప్ప ప్రజాప్రతినిధులు సీఎం కేసీఆర్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ వీఎం అబ్రహం, గట్టు తిమ్మప్ప, గొంది వెంకటరమణ, తిమ్మాపురం నారాయణ నాయుడు, మురళి తదితులు ఉన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

నవతలంగాణ- ధరూర్

జోగులాంబ గద్వాల వాల్మీకి సేవా సంఘం జిల్లా అధ్యక్షులు బీ . కోటేష్, ప్రధాన కార్యదర్శి మురళీ ఆదేశాల మేరకు

వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని తీర్మానాన్ని సభ ఆమోదం తెలిపిన సందర్భంగా సీఎం కే.చంద్రశేఖర్ రావు, ఐటీ శాఖమంత్రి కేటీ రామారావు, ఆర్థిక శాఖమంత్రి హరీష్ రావు, న్యాయ శాఖమంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, క్రీడాశాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్ ,వ్యవసాయ శాఖమంత్రి నిరంజన్‌రెడ్డి, గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కి వాల్మీకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే బిల్లు తీర్మానం చేయుటలో సహకారం అందించిన జోగులాంబ జిల్లాలోని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి, అలంపూర్ ఎమ్మెల్యే శ్రీ డా: అబ్రహంకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు వైండిగ్ రాములు, వాల్మీకి బోయల సలహాదారులు న్యాయవాది మండ్ల మధుసూదన్ , బాబు తదితరులు పాల్గొన్నారు.

ఈ ఆనంద సమయములో

వాల్మీకి బోయలను ఎస్.టి జాబితాలో చేర్చాలని సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన



తీర్మానాన్ని అసెంబ్లీ లో ఆమోదించిన సందర్భంగా ఈ రోజు గద్వాల పట్టణంలోని పాతబస్టాండ్ వైస్సార్ సర్కిల్ సమీపంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం, బాణాసంచా కాల్చి మిఠాయి తినిపించి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో వాల్మీకి టౌన్ ప్రెసిడెంట్ పీ రఘు , యూత్ ప్రెసిడెంట్ బోయ జమ్మన్న, వాల్మీకి టౌన్ పెయింటర్ రాము, నరసింహులు , ఎర్రమట్టి, బి వీరేష్, చిన్న శంకర్, గోనెగండ్ల , జగదీష్ ,సుంకులమ్మ , మెట్టు రమేష్ , సంజు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కంటి వెలుగు

- 9.7 లక్షల మందికి కంటి వైద్య పరీక్షలు
- కలెక్టర్ పి. ఉదయ్ కుమార్

నవతెలంగాణ - కందనూలు

జనవరి 18 నుంచి ప్రారంభమైన రెండో విడత కంటి వెలుగు శిబిరాలు నాగర్ కర్నూల్ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్నట్లు కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ తెలిపారు. జిల్లాలో 50 వైద్య బృందాలను ఏర్పాటు చేసి వందరోజుల్లో జిల్లాలోని దాదాపు 9.7 లక్షల మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలు ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించగా ఇప్పటివరకు ఇది నిరాటంకంగా జరుగుచున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 1.23 లక్షల మందికి కంటి పరీక్షలు చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో 15,690 మందికి దగ్గరి చూపు సమస్యలను గుర్తించి వెంటనే కంటి అద్దాలు అందజేసినట్లు తెలిపారు. దూరము చూపు సమస్య ఉన్న వాళ్లను 10,954 మందిని గుర్తించి అవసరమైన కంటి అద్దాలకై ఆన్లైన్ ద్వారా అప్లోడ్ చేసినట్లు పేర్కొన్నారు. అవి వచ్చిన వెంటనే ఎవరి కంటి అద్దాలు వారికి అందజేయనున్నట్లు తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమం అమ్రాబాద్, లింగాల చెంచు పెంటల్లోని గిరిజనులకు వరప్రదాయినిగా మారినట్లు తెలిపారు. 41 గ్రామ పంచాయతీల్లో 55 హాబీటేషన్లలో 7500 పై చిలుకు జనాభా నివసిస్తున్నారన్నారు. వారికి కంటి సమస్యలు వచ్చిన చూపు సమస్య వచ్చిన పట్టించుకోకుండా జీవనం కొనసాగిస్తుంటారని అలాంటి వారికి కంటి వెలుగు ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి దగ్గరి చూపు అద్దాలు, దూరపు చూపు అద్దాలు ఇవ్వడంతో పాటు కంటి సమస్యలకు సరైన మందులు అందించనున్నట్లు వివరించారు. దీంతో నేడు ఎంతో మంది చెంచులకు చూపును ప్రసాదించినవారమవుతామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం చెంచుల పట్ల నేత్ర వరప్రదాయనిగా మారిందన్నారు. వైద్య సిబ్బంది, పంచాయతీరాజ్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది కంటి వెలుగు కార్యక్రమం పట్ల ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు నిర్వహించే విధంగా చూడాలన్నారు. జిల్లాలోని గ్రామీణ ప్రజలు, చెంచు పెంటల్లోని ప్రజలు కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో యువకుల మృతి..

- రంగారెడ్డిజిల్లా తుమ్మలూరు గేట్ సమీపంలో కారును ఢీకొన్న డీసీఎం..

నవతెలంగాణ -వెల్దండ

మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన బైకని యాదయ్య (35), ముంత శీను (34), హనుమంతు కేశవులు (36) , మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన రామస్వామి (33) లు రంగారెడ్డి జిల్లా తుమ్మలూరు గేటు సమీపంలో కారును డీసీఎం ఎదురుగా ఢీకొన్న సంఘటనలో మృతి చెందారు. గురువారం అర్ధరాత్రి హైదరాబాదులోని ఓ శుభకార్యంలో వంటలు వండడానికి వెళ్లి తిరుగు ప్రయాణమైన వంట మాస్టర్ల కారును తుమ్మలూరు గేటు సమీపంలో ఎదురుగా వస్తున్న పౌల్ట్రీఫారం కు సంబంధించిన డీసీఎం వాహనం బలంగా ఢీకొట్టింది. దీంతో కారులో ప్రయా ణిస్తున్న యా దయ్య, రామస్వామి, శ్రీనులు అక్కడికక్కడే మృతి చెందగా, కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న హనుమంతు కేశవులును స్థానికులు 108 ద్వారా ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గం మధ్యలో మృతి చెందినట్లు మహేశ్వరం పోలీసులు పేర్కొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా అందించాలని ధర్నా..

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మృతుల కుటుంబాలకు ప్రభుత్వ పరంగా , పౌల్ట్రీ పరిశ్రమ ద్వారా ఎక్స్ గ్రేషియా, ఆర్థిక సహాయం అందించాలని శుక్రవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగిన చోట శ్రీశైలం - హైదరాబాద్ జాతీయ రహదారిపై మృతుల బంధువులు రాస్తారోకో నిర్వహించారు. ప్రమాదానికి కారణమైన వారిని వెంటనే అరెస్టు చేసి మృతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్నం మూడుగంటల ప్రాంతంలో మరోసారి మృతుల కుటుంబ సభ్యులు శ్రీశైలం హైదరాబాద్ జాతీ య రహదారిపై దాదాపు రెండు గంటలపాటు ధర్నా రాస్తారోకో నిర్వహించా రు. ప్రమాదానికి కారణమైన వారిని రంగారెడ్డి జిల్లా మహేశ్వరం పోలీసులు అరెస్టు చేసిన అనంతరం వృత్తుల కుటుంబ సభ్యులు ధర్నాలు విరమించారు.

మృతుల కుటుంబ సభ్యులకు అర్థిక సహాయం ..

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యాదయ్య, రామస్వామి, శ్రీను, కేశవు లు కుటుంబాలకు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మృతుల కుటుంబాలకు ఒక్కొకరి చొప్పున రూ. 10 వేల చొప్పున మొత్తం 40 వేలు ఆర్థిక సహాయం, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సంజీవ్ యాదవ్ , రూ. 25 వేల చొప్పున రూ. 1 లక్ష ఆర్థిక సహా యం చేశారు. మృతుల కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



అంతర్జాతీయ రహదారిపై రైతుల ధర్నా



నవతెలంగాణ- గట్టు

మండలంలోని అంతర్జాతీయ రహదారి రోడ్డుపై రైతులు కరెంట్ సక్రమంగా రావడం లేదని వేసిన పంటలు ఎండిపోతున్నాయని రైతులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. రైతులు మాట్లాడుతూ.. వ్యవ సాయానికి 24 గంటల కరెంటు ఇస్తున్నామని సీఎం కేసీఆర్ ఒకవైపు ప్రకటిస్తుంటే ఇక్కడ మాత్రం రోజుకు 12గంటల విద్యుత్ సక్రమంగా సరఫరా కావడం లేదని ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పటి లాగానే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 24గంటలు విద్యుత్ అందించాలని రైతులు కోరుతున్నారు. కార్యక్రమంలోని శివారెడ్డి, ఉరుకుందు, లక్ష్మీరెడ్డి, బడ సాబు, తిమ్మప, నర్సింహరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

నవతెలంగాణ -గట్టు

విద్యుదాఘాతంతో రైతు మృతి సంఘటన మండల పరిధిలోని చమఖాన్‌దొడ్డిలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై పవన్ కుమార్ కథనం ప్రకారం.. చమన ఖాన్‌దొడ్డిలో కుర్వ మల్లేష్ (40) రోజులాగే శనివారం ఉదయం పొలానికి వెళ్లాడు అక్కడ విద్యుత్ వైరు స్తంభం వద్ద కిందపడి ఉన్నది విద్యుత్ లేదని అనుకోని తెగిపడిన పడిన విద్యుత్ వైర్లు మరమ్మతులు చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. చుట్టు పక్కల ఉన్న వారు గ్రహించి వారి కుటుంబసభ్యులకు తెలియజేశారు. కుటుంబ సభ్యులు పొలానికి వచ్చి చూసేసరికి మృతి చెందాడు. ఈ విషయాన్ని ఎస్సై కి సమాచారం అందడంతో సంఘటన స్థలానికివెళ్లి పరిశీలించి పోస్టుమార్టంకోసం గద్వాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. భార్య సరోజ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలియజేశారు. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతునాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఇప్పలపల్లిలో ప్రయోగాత్మకంగా పత్తి పంట సాగు

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని ఇప్పలపల్లిలో రైతు పాండురంగారెడ్డి మొట్ట మొదట సారిగా యాసంగి సీజన్లో ప్రయోగాత్మకంగా నాలుగు ఎకరాలు పత్తి పంట ను సాగు చేసి స్ప్రింక్లర్ల పద్ధతి ద్వారా నీటిని అందిస్తున్నారు. ఈ పంటను మండల వ్యవసాయ అధికారి కమల్‌కుమార్ శుక్రవారం సందర్శించారు. ప్రస్తుతం పంట మూడు నెలల వయసులో ఉందని చీడపీడలు తెగుళ్ల లేకుండా మంచి ఆరోగ్యంగా ఉండడాన్ని గమనించారు. పంట దిగుబడి ఈ పద్ధతి ద్వారా అధికంగా దిగుబడి వస్తుందన్నారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు సలహాలను అందించారు. ఆయనతోపాటు విస్తరణ అధికారి సాయిత, రైతు పాండురంగారెడ్డి తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుడిని అభినందించిన డీఈఓ



నవ తెలంగాణ- కందనులు

5వ జాతీయ అథెల్ స్టిక్ పోటీల్లో మూడు బంగారు, మూడు వెండి పతకాలు సాధించిన బొమ్మనపల్లి ప్రాథమిక పాఠశాల ఎల్పీ ఉపాధ్యాయుడు లక్ష్మణ్‌ను డీఈఓ గోవిందరాజులు అభినందించారు. ఈ నెల 2వ తేదీ నుంచి 5వరకు హైదరాబాద్ గచ్చిబౌలిలో జరిగిన 5వ జాతీయ ఉద్యోగస్తుల అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొన్న లక్ష్మణ్ లాంగ్ జంపు, ట్రిబుల్ జంప్, 100 మీటర్ల హడిల్, 400 మీటర్ల హడిల్, జావలిన్ త్రో పోటీల్లో మూడు బంగారు,వెండి పతకాలు సాధించిన ఉపాధ్యాయుడిని నాగర్ కర్నూల్‌డీఈఓ కార్యాలయంలో డీఈఓ అభినందించారు. హర్యానాలో జరిగే అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆటల పట్ల అభిరుచిని కల్పించి, క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట మండల విద్యాధికారి రామారావు ఉపాధ్యాయులు బిచ్చ నాయక్ ,శంకర్ ,గోపాల్ సింగ్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ

నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలంలోని అమ్మపల్లిలో శుక్రవారం గ్రామస్తులు ఘనంగా బోనాల పండుగ నిర్వహిం చుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు అందంగా బోనాలను అలంకరించి ర్యాలీగా వెళ్లి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామస్తులందరూ సుఖసంతోషాలతో ఉండి పంటలు బాగా పండి ఉండాలని మొక్కులు తీర్చుకున్నారు. అలాగే 50కి పైగా ఎడ్లబండ్ల తో ప్రదక్షిణలు నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ మాజీ ఎంపిటిసి శారద గ్రామస్తులు డాక్టర్ బాలరాజ్ వెంకట్ రెడ్డి, తిరుపతిరెడ్డి రంగారెడ్డి మహిళలు ఉన్నారు.

